

చైతన్య రథం




# ఏడాదిలో ఏపీ వెలుగు




**జగన్మోహన్‌రెడ్డి పాలనలో విధ్వంసానికి గురైన ప్రజా రాజధాని అమరావతి.. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలల్లో అనేక అభివృద్ధి పనులకు ప్రభుత్వం పురుడు పోసింది. కేంద్ర సహకారంతో సుమారు రూ.58 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నిత్యం 13వేల మంది కార్మికులు శ్రమిస్తూ 175 నియోజక వర్గాల ప్రజల ఉపాధి కల్ప వృక్షానికి జీవం పోస్తున్నారు.**



# తలెత్తుకునేలా రాజధాని!

## విధ్వంసం నుంచి వికాసం దిశగా అమరావతి

జగన్మోహన్‌రెడ్డి పాలనలో విధ్వంసానికి గురైన ప్రజా రాజధాని అమరావతి.. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన ఈ 18 నెలల్లో అనేక అభివృద్ధి పనులకు ప్రభుత్వం పురుడు పోసింది. కేంద్ర సహకారంతో సుమారు రూ.58 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నిత్యం 13వేల మంది కార్మికులు శ్రమిస్తూ 175 నియోజక వర్గాల ప్రజల ఉపాధి కల్ప వృక్షానికి జీవం పోస్తున్నారు.

### రాజధాని పునర్నిర్మాణం

ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టింది. రూ.36 కోట్లతో జంగిల్ క్లియరెన్స్ పనులకు చేపట్టింది. రాజధాని రైతులకు కౌలు చెల్లించేందుకు రూ.400 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ గారు అమరావతిలో రూ.58ంవేల కోట్లతో 74 కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. 2 వేల 245 కోట్ల రూపాయలతో 57 కి.మీ అమరావతి రాజధానికి కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. అమరావతిలో రూ.100కోట్లతో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

### సీఆర్డీఏ భవనం ప్రారంభం

రాజధానిలో తొలి శాశ్వత భవనం సీఆర్డీఏ ప్రారంభించారు. రూ.250 కోట్లతో నిర్మించిన ఈ భవనాన్ని రాజధాని రైతులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. 260 కోట్లతో రాజధాని ప్రాంతంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అమరావతిలో ఒకే సారి 15 జాతీయ బ్యాంకుల ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ, నీటీ సరఫరా మురుగునీటీ పారుదల పనులకు రూ.713కోట్ల విడుదల చేశారు. గ్రేడ్ 1,2 అధికారులు, గ్రూప్ డి అధికారుల కోసం ఇళ్ల




నిర్మాణాలు పూర్తి చేశారు. మార్చి 26 నాటికి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

### అమరావతిలో మరిన్ని భవనాలు


రూ.212 కోట్లతో అమరావతిలో రాజ్ భవన్ కట్టించడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నాలుగు స్టార్ హెూటల్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రూ.150 కోట్లతో ప్రపంచ స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నారు. రూ. 369 కోట్ల రూపాయలతో ఎల్ అండ్ టీ 'కన్‌స్ట్రక్షన్ స్కిల్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్" నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ. 99.62 కోట్లతో క్వాంటమ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే భవన నమూనాలు సిద్ధం చేశారు. రూ.80 కోట్లతో తపాల శాఖ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రాజధాని ప్రాంతంలో 58 అడుగుల పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. విశాఖ సీఐఐ వేదికగా అమరావతిలో సుమారు రూ.45వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

### అమరావతిపై వైసీపీ మారని బుద్ధి

అధికారంలో ఉన్నప్పుడు మూడు ముక్కల పేరుతో మూడు రాజధానులంటూ ఆటలు ఆడిన జగన్మోహన్ రెడ్డి... నేడు అధికారం పోయినా వక్ర బుద్ధి మార్చుకోలేక పోతున్నారు. అమరావతికి భూములు ఇస్తున్న రైతులపై అసత్య కథనాలు రాస్తూ వారిని భయపెడుతున్నారు. అభివృద్ధి పనులు చేయడానికి ఏ సంస్థ ముందుకు వచ్చిన వారిపై అసత్య కథనాలు రాస్తున్నారు. రుణాలు ఇవ్వకుండా ప్రపంచ బ్యాంక్ కు వైసీపీ నాయకులు లేఖలు రాస్తున్నారు. అమరావతి ప్రాజెక్టు అనేది 175 నియోజక వర్గాల అభివృద్ధి. దీనిపై వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజలు చూస్తున్నారు.

**- కలిశెట్టి అప్పలనాయుడు, ఎంపీ**





రాజకీయ ప్రత్యర్థుల దుష్ప్రచారం.. అడ్డంకులను దాటుకుని యువనేత మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో చేపట్టిన విప్లవా త్మక సంస్కరణలు ప్రశంసనీయం. సమర్థుడైన నాయకుడి ప్రతిభ కు ఇది గీటురాయి. ముఖ్యంగా మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి టీచర్ పోస్టులను భర్తీ చేయడంలో అత్యంత చాకచ క్యంగా వ్యవహరించారు. రాజకీయ ప్రత్యర్థులు కుట్రలతో కేసులు వేసినప్పటికీ పరిష్కరించి కేవలం **150** రోజుల వ్యవధిలోనే నిరుద్యోగుల కలను సాకారం చేశారు.



# యువనేత విజయ ప్రయాణం


విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెరిగాయి. అంతర్జాతీయంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు ధీటుగా ఏపీలో విద్యావ్యవస్థను తయారు చేయాలన్న ధ్యేయంతో చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఏపీ విద్యా వ్యవస్థను దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో యువమంత్రి లోకేష్ ప్రణాళి కాబద్ధంగా అడుగులు వేస్తున్నారు. విద్యారంగ సంస్కరణల ద్వారా గుణాత్మక విద్యకు శ్రీకారం చుట్టా రు. ముఖ్యంగా ఐదేళ్ల తర్వాత తొలిసారిగా మెగా డీఎస్సీని విజయ వంతంగా నిర్వహించి 16,347 టీచర్ పోస్టులను భర్తీచేశారు. కొందరు రాజకీయ ప్రత్యర్థులు కుట్రతో 200కు పైగా కేసులు వేసినప్పటికీ వాటన్నింటినీ చాకచక్యంగా పరిష్కరించి కేవలం 150 రోజుల వ్యవధిలో డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి రికార్డు సృష్టించారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టారు. దీనివల్ల ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలల్లో టీచర్ల బదిలీలకు చట్టప రమైన ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటైంది. వెబ్-ఆధారిత కౌన్సిలింగ్ ద్వారా గతంలో మాన్యువల్ విధానంలో సమస్యలకు చరమగీతం పాడా రు. వివిధ కేడర్‌లలో 4 వేల మందికి పైగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు సైతం లభించాయి. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లాలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం ప్రతి శనివారాన్ని నో బ్యాగ్ డేగా ప్రకటించారు. దీనిద్వారా సహ-పాఠ్య, సమృద్ధి కార్యక్రమా లు, క్రీడలు, దృశ్య-ప్రదర్శన కళలు, జీవన నైపుణ్యాల ఆధారిత శిక్షణ ఇస్తూ విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా చర్యలు చేపట్టారు.

## యాప్‌ల భారానికి స్వస్తి

గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు శిరోభారంగా పరిణమించి న సుమారు 45 యాప్‌ల భారాన్ని తగ్గించి, కేవలం ఒకే యాప్ కిందకు తెచ్చారు. సింగిల్ ఇంటర్ ఫేస్ ద్వారా ప్రతివిద్యార్థి పని తీరుకు సంబంధించిన డేటాను రియల్ టైమ్ క్లాస్ రూమ్/ తల్లిదండ్రుల భాగస్వామ్యంతో అనుసంధానించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ ఏడాది క్రీమ్ ఆలివ్-గ్రీన్ యూనిఫామ్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాజకీయ రహిత, పార్టీ రహిత, నిష్పక్షపాత రంగులతో అత్యంత ఆకర్షణీయంగా ఈ యూనిఫాంను డిజైన్ చేశారు.

## మోడల్ విద్యకు శ్రీకారం

రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌సీఈఆర్‌టీ-అనుగుణ కరిక్యులమ్‌కు రూపకల్పన చేశారు. పాఠశాల విద్యలో ఫౌండేషన్ లిటరసీ-న్యూమరసీ (ఎఫ్‌ఎల్‌ఎన్), డిజిటల్ లిటరసీ, సామర్థ్య-ఆధారిత బోధనను మరింత విస్తృత పర్చడానికి వీలుగా... క్యూఆర్ కోడ్ కంటెంట్‌తో బైలింగ్వువల్ సిలబస్‌ను తీసుకువచ్చారు. ఏఐ ఆధారిత ఎసెస్‌మెంట్, డిజిటల్ లెర్నింగ్, ప్లేబేస్డ్, సామర్థ్య కేంద్రీ కృత విధానాల సమ్మిళితంతో లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (రాజూజ్రా) పేరిట సమగ్ర సంస్కరణ మోడల్ విద్యకు శ్రీకారం చుట్టారు. ఈ విధానంతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దనున్నారు. లీప్ కార్యక్రమం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 175 స్కూళ్లను అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయనున్నారు. పైలెట్



ప్రాజెక్ట్ కింద గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలను ఎంపిక చేశారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు 9,600 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసి ఒకే తరగతి, ఒకే టీచర్ విధానాన్ని ప్రవేశపెట్టారు.రాజకీయ నేతల పేర్లు, బొమ్మలకు ఆస్కారం లేకుం డా 2025-26 విద్యాసంవత్సరంలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర విద్యా కిట్లు, అసెస్‌మెంట్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా 35.94 లక్షల మందికి అందజేశారు. ఫార్మేటివ్/సమ్మేటివ్ అసెస్ మెంట్లను క్రోడీకరించి, డాక్యుమెంట్ చేయడానికి వీలుగా అసెస్‌మెంట్ బుక్‌లెట్లను అందించారు.

## మిషన్ అక్షర ఆంధ్ర, మెగా పీటీఎం

రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా మిషన్ "అక్షర ఆంధ్ర" ప్రకటించారు. అన్ని గ్రూపుల వయోజనులను అక్షరాస్యులుగా మార్చే లక్ష్యంతో స్టేట్ లిటరసీ మిషన్‌ను బలోపే తం చేశారు. యోగవిద్యపై విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపేందుకు యోగాంధ్ర - 2025 పేరిట రాష్ట్రవ్యాప్త పాఠశాల-సంబంధిత యోగా కార్యక్రమాన్ని చేపట్టారు. అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా జూన్ 21 నుంచి జూలై 2025వరకు నెలరోజుల పాటు చేపట్టిన ఈ కార్య క్రమంలో లక్షలాది విద్యార్థు లు, ఉపాధ్యాయులు సమకాలీన యోగా అభ్యాసకులు భాగస్వాములయ్యారు. ఈ ఏడాది జూలై, డిసెంబరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్ -టీచర్ మీటింగ్ (మెగా పీటీఎం)ను విజయ వంతంగా నిర్వహించారు. 61 వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాల ల్లో ఒకేసారి ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, 53.4లక్షలకు పైగా తల్లిదండ్రులు,ఉపాధ్యా యులు భాగస్వాములయ్యారు.జూలై 10న నిర్వహించిన మెగా పీటీఎంలో మొత్తంగా 1.5కోట్లు(15 మిలియన్లు) మించిందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ధృవీకరించింది.


## పర్యావరణంపై అవగాహనకు గ్రీన్ పాస్‌పోర్టు

విద్యార్థుల్లో పర్యావరణపై అవగాహన కోసం గ్రీన్ పాస్ పోర్టును ప్రవేశపెట్టారు. ఎకో-సిటిజన్‌షిప్, చెట్లు నాటడం, సస్టైన బిలిటీ పద్ధతులను పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం. అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికను చేపట్టారు. ఏటా ఉపాధ్యాయుల దినోత్సవం రోజున వారిని ఘనంగా సత్కరిస్తున్నారు. రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీతలను అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం కోసం విదేశాలకు పంపిస్తున్నారు. అక్కడి బోధనా పద్ధతులు, తరగతి గదుల్లో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతి కత, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై వారు సమ గ్రంగా అధ్యయనం చేయనున్నారు. రాష్ట్రప్రభుత్వం, సైయెంట్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో విశాఖపట్నం జిల్లాలోని 50 ప్రభు త్వ పాఠశాలల్లో సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎస్‌టీఈఎం, రోబోటిక్స్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. మధ్యస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హ్యాండ్స్-ఆన్ టెక్నాలజీ విద్య, కోడింగ్ లిటరసీ, ఇన్‌క్వైరీ-ఆధారిత లెర్నింగ్‌ను బలోపేతం చేయడానికి ఈ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. ఏపీ టెట్ నిర్వహణ కోసం అక్టోబర్ -2025 నోటిఫికేషన్ ప్రకటిం చారు. ఉపాధ్యాయ అర్హత సర్టిఫికేషన్ టెస్టింగ్ కోసం ఆన్‌లైన్ అప్లికేషన్ విండో (అక్టోబర్ చివరి నుంచి) ఓపెన్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలను అంచనా వేయడానికి ఈ ఏడాది నవంబర్ 24 నుంచి డిసెంబర్ 6 వరకు 14 లక్షల మంది ప్రాథమిక విద్యార్థులను కవర్ చేస్తూ ఎఫ్‌ఎల్‌ఎన్ బేస్‌లైన్ సర్వే నిర్వహించారు. బేస్ లైన్ సర్వే ఆధా రంగా ఎఫ్‌ఎల్‌ఎన్‌పై రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెయిన్‌ను ప్రారంభిం చారు. ప్రాథమిక విద్యార్థులకు చదువు, భాషా అవగాహన, సంఖ్యా పాటవాన్ని మెరుగుపరచడానికి డిఫరెన్షియేటెడ్ లెర్నింగ్ గ్రూపింగ్‌లు రోజువారీ కార్యకలాపాల ప్రణాళిక అమలు చేశారు.

## నైతిక విలువల పెంపునకు ప్రత్యేక పాఠ్యాంశాలు

పాఠశాల విద్యార్థుల్లో నైతిక విలువలపై అవగాహన కోసం విజయవాడలో విలువల విద్యాసదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు, మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. విద్యార్థుల్లో నైతికత, వ్యక్తిగత క్రమశిక్షణ, జీవిత విలువలపై దృష్టి సారించిన ప్రభుత్వం..

- (మిగతా వివరాలు 3లో)



**ఆర్థిక పునర్నిర్మాణానికి కొత్త అధ్యాయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 2025లో కొత్త ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా నడవగలవన్న స్పష్టమైన దృక్పథంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పాలనను ఆర్థిక స్థిరత్వం వైపు మళ్లించింది. రాష్ట్ర సంపద సృష్టి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ, సామాజిక న్యాయం – ఈ నాలుగు స్తంభాలపై నిలబడే విధంగా ఆర్థిక విధానాలు రూపుదిద్దుకున్నాయి.**



# హెల్దీ.. వెల్దీ.. హ్యాపీ.. ఏపీ!

ఆర్థిక పునర్నిర్మాణానికి కొత్త అధ్యాయం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 2025లో కొత్త ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా నడవగలవన్న స్పష్టమైన దృక్పథంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పాలనను ఆర్థిక స్థిరత్వం వైపు మళ్లించింది. రాష్ట్ర సంపద సృష్టి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ, సామాజిక న్యాయం – ఈ నాలుగు స్తంభాలపై నిలబడే విధంగా ఆర్థిక విధానాలు రూపుదిద్దుకున్నాయి. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పాలన అంటే కేవలం గణాంకాలు కాదు; భవిష్యత్తును ముందే చూసే విజన్, వ్యవస్థలను బలోపేతం చేసే సంస్కరణలు, పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించే పాలన అనే గుర్తింపును మరోసారి రాష్ట్రం పొందుతోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో నమోదైన వృద్ధి గణాంకాలు, 2025లో కొనసాగుతున్న ఊపు – ఈ మార్పు దిశకు స్పష్టమైన సాక్ష్యాలు. జాతీయ సగటును మించిన ప్రగతి2024–25లో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దేశీయ సగటును మించి బలమైన వృద్ధిని నమోదు చేసింది. ప్రస్తుత ధరల్లో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (GSDP) రూ.16.06 లక్షల కోట్లకు చేరుకుని 12.94 శాతం వృద్ధిని సాధించింది. స్థిర ధరల్లో (2011–12 ఆధారం) 9.24 శాతం వృద్ధి సాధించడం రాష్ట్ర ఆర్థిక పునాదులు ఎంత బలంగా ఉన్నాయో సూచిస్తోంది. మొత్తం గ్రాస్ వాల్యూ యాడెడ్ (GVA) 11.90 శాతం పెరగడం ద్వారా ఉత్పత్తి రంగాలన్నీ సమతుల్యంగా ఎదుగుతున్నాయన్న విషయం స్పష్టమైంది. 2025–26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలోనే 10.5 శాతం జీఎస్‌డీపీ వృద్ధి సాధించడం ద్వారా, ఏడాది లక్ష్యాల వైపు రాష్ట్రం దృఢంగా అడుగులు వేస్తోంది. అన్నదాతే ఆర్థిక వ్యవస్థకు ఆధారంచంద్రబాబు గారి విజన్‌లో వ్యవసాయం కేవలం జీవనాధారం మాత్రమే కాదు – అది ఆర్థిక వ్యవస్థకు ప్రాణం. ఈ దృక్పథానికి అనుగుణంగా వ్యవసాయం మరియు సంబంధిత కార్యకలాపాలు రాష్ట్ర GSDPలో 35.29 శాతం భాగస్వామ్యం కలిగి, 15.86 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆహారధాన్యాల ఉత్పత్తి 1,618.6 లక్షల టన్నులకు చేరడం, ఉద్యానవన ఉత్పత్తి 3,659 లక్షల మెట్రిక్ టన్నులు దాటడం రాష్ట్ర వ్యవసాయ సామర్థ్యాన్ని చాటుతోంది. పశుసంవర్ధనలో పాల ఉత్పత్తి 1,397 లక్షల మెట్రిక్ టన్నులు, మాంస ఉత్పత్తి 10.68 లక్షల మెట్రిక్ టన్నులకు చేరడం ద్వారా గ్రామీణ ఆదాయాలు గణనీయంగా పెరిగాయి. మత్స్య రంగం కూడా కీలక పాత్ర పోషిస్తోంది. డిసెంబర్ 2024 నాటికి 41.38 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి సాధించడం ద్వారా వార్షిక లక్ష్యానికి దగ్గరగా చేరుకుంది. రైతు, మత్స్యకారుడు, పశుపాలకుడు – ఈ మూడు వర్గాల ఆదాయం పెరగడం రాష్ట్ర ఆర్థిక చక్రాన్ని వేగవంతం చేస్తోంది. పెట్టుబడులకు నమ్మకమైన గమ్యంపరిశ్రమల రంగం రాష్ట్ర gsdpలో 23.18 శాతం భాగస్వామ్యంతో 6.71 శాతం వృద్ధిని నమోదు చేసింది. మీావీజులు 2.61 లక్షల యూనిట్లుగా విస్తరించి రూ.7,744 కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం గమనార్హం. చిన్న, మధ్యతరహా పరిశ్రమలే ఉపాధి సృష్టికి వెన్నెముక అన్న చంద్రబాబు గారి ఆలోచనకు ఇది ప్రతిబింబం. విశాఖ–చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (VCIC) ప్రాజెక్టు ద్వారా 2035 నాటికి రూ.4.20 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, వేగవంతమైన అనుమతులు, పాలనలో పారదర్శకత – ఇవన్నీ పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. ఆధునిక ఆర్థిక వ్యవస్థకు దిక్సూచిరాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో సేవల రంగం 41.53 శాతం వాటాతో కీలక పాత్ర పోషిస్తోంది. 2024–25లో ఈ రంగం 11.70 శాతం వృద్ధిని నమోదు చేసింది. బ్యాంకింగ్, బీమా రంగం 14.61 శాతం, కమ్యూనికేషన్లు 15.28 శాతం వృద్ధి సాధించడం ఆర్థిక చలనం పెరిగినదానికి సూచన. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో 10 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పోర్టుల ద్వారా 679 మిలియన్ టన్నుల కార్గో రవాణా జరగడం వల్ల లాజిస్టిక్స్, వాణిజ్య రంగాలు మరింత బలోపేతమయ్యాయి. సేవల రంగంలో ఈ వృద్ధి రాష్ట్రాన్ని ఆధునిక ఆర్థిక వ్యవస్థగా మార్చే దిశలో కీలక అడుగు. అభివృద్ధికి సమతుల్య దృష్టి2024–25 బడ్జెట్ కూటమి ప్రభుత్వ ఆర్థిక తత్వాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఆదాయం రూ.2,01,174 కోట్లు కాగా, వ్యయం రూ.2,69,928 కోట్లుగా నిర్ణయించారు. స్వంత పన్నుల ద్వారా రూ.1,09,789 కోట్లు, కేంద్ర సహాయంగా రూ.80,809 కోట్లు సమకూరాయి. క్యాపిటల్ వ్యయం 40 శాతం పెరిగి రూ.32,713 కోట్లకు చేరడం అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిచ్చినదానికి నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ.47,277 కోట్లు, విద్యకు రూ.33,111 కోట్లు, ఆరోగ్యానికి రూ.18,732 కోట్లు కేటాయించడం సామాజిక న్యాయంపై ప్రభుత్వ నిబద్ధతను చూపుతోంది. ఆర్థిక భద్రతకు బలమైన రక్ష'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందించడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన–ఎన్టీఆర్ నగరాల కింద 2029 నాటికి 25 లక్షల ఇళ్ల నిర్మాణ లక్ష్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు సమాజంలోని ప్రతి వర్గానికి ఆర్థిక భద్రతను కల్పిస్తున్నాయి. సంక్షేమం అంటే ఖర్చు కాదు – అది మానవ మూలధనంలో పెట్టుబడి అన్న చంద్రబాబు గారి దృష్టికోణం ఈ పథకాలలో స్పష్టంగా కనిపిస్తుంది. స్థిరమైన ఆర్థిక పర్యావరణంశ్రామిక శక్తి పాల్గొనే రేటు 47.5 శాతం, ఉపాధి రేటు 45.6 శాతంగా ఉండగా, నిరుద్యోగం 4.1 శాతానికి తగ్గింది. MGNREGS కింద 44.76 లక్షల కుటుంబాలకు పని లభించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చింది. APSSDC ద్వారా లక్షలాది యువతకు శిక్షణ, వేల మందికి ఉద్యోగాలు లభించాయి. ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం సామాన్య ప్రజలకు ఊరటనిచ్చే అంశం. CPI, WPI గణాంకాలు ఆర్థిక స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. సవాళ్లు భవిష్యత్ లక్ష్యాలు –స్వర్ణ ఆంధ్ర 2047రెవెన్యూ లోటు, రుణ భారం, ప్రకృతి విపత్తులు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, స్పష్టమైన ప్రణాళికలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. 2025–26లో వ్యవసాయ జీవిఏ 15 శాతం వృద్ధి, సహజ వ్యవసాయం విస్తరణ, ఐటీలో లక్షల ఉద్యోగాలు, 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్డీపీ లక్ష్యం – ఇవన్నీ 'స్వర్ణ ఆంధ్ర 2047' విజన్‌కు పునాది. విజన్ ఉన్న నాయకత్వమే బలమైన ఆర్థిక వ్యవస్థకు మూలంఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 2025లో నిలకడైన వృద్ధి, సమతుల్య అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు దిశల్లో స్పష్టంగా ముందుకు సాగుతోంది. చంద్రబాబు నాయుడు గారి దీర్ఘకాలిక విజన్, అనుభవం, వ్యవస్థాత్మక ఆలోచనలే ఈ మార్పుకు ప్రధాన శక్తి. సంఖ్యలకన్నా నమ్మకం, విధానాలకన్నా దిశ – ఇవే ఈ ఆర్థిక ప్రగతికి నిజమైన పునాది.

**– నిర్మల జ్యోతి, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

# యువనేత విజయ ప్రయాణం


(2వ పేజీ తరువాయి)

ప్రత్యేక పాఠ్యాంశాలను సైతం ఏర్పాటు చేసింది. విలువలు ప్రేరణాత్మక మార్గదర్శకత్వాన్ని పాఠశాల విద్యా ఫ్రేమ్‌వర్క్‌లో భాగస్వామ్యం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. రాజ్యాంగ దినోత్సవం (నవంబర్ 26, 2025) సందర్భంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యాన విద్యార్థులకు చట్టసభలపై అవగాహన కల్పించేందుకు మాక్ అసెంబ్లీని అమరావతి శాసనసభ ప్రాంగణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రితో పాటు స్పీకర్, మంత్రులు, సభ్యుల పాత్రల ద్వారా డెమోక్రటిక్ ప్రాసెస్‌ల సిమ్యులేషన్ అందించి, నిర్మాణాత్మక చర్చలతో విద్యార్థులు రాష్ట్ర ప్రజలను ఆకర్షించారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాలల భారత రాజ్యాంగాన్ని విడుదల చేశారు.

## ముస్తాబు కార్యక్రమం ప్రారంభం

పదోతరగతి విద్యార్థుల్లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచేందుకు ఎస్ఎస్‌సి విద్యార్థులకు వందరోజుల యాక్షన్ ప్లాన్ ప్రారం భమైంది. వార్షిక పరీక్షలకు ముందు పాఠ్యాంశాల సమన్వయం, రివిజన్ సైకిల్స్, పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్, సన్నద్ధత సపోర్ట్‌పై దృష్టి సారించేలా ఈ యాక్షన్ ప్లాన్ చేపట్టారు. పాఠశాలల్లో విద్యా ర్థులకు క్రమశిక్షణ, వ్యక్తిగత శుభ్రత, డ్రెస్సింగ్, చేతులు శుభ్రపరచడం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, నాయకత్వ పద్ధతులపై అవగా హన కోసం డిసెంబర్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్తా బు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించే 75 లక్షల మంది విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో మంత్రి లోకేష్ సారథ్యంలో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సైతం ఇటీవల ప్రశంసల వర్షం కురిపించారు.





రైతు సంతోషమే దేశ సుభిక్షానికి పునాది అని నమ్మే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. 'రైతే రాజు' అనే నినాదాన్ని నిబద్ధతతో అమలు చేస్తూ, ఆయన తన సుదీర్ఘ పాలనలో వ్యవసాయ రంగాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేసి సస్యశ్యామలమైన ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచసూత్రాల మార్గదర్శకం, ప్రతి రైతును ఒక సాగు నిపుణుడిగా మార్చే 'చాంపియన్ ఫార్మర్' విధానం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రైతుల జీవన ప్రమాణాలను పెంచాయి.



# కూటమి పాలనలో సేద్యం పండుగ



రైతు సంతోషమే దేశ సుభిక్షానికి పునాది అని నమ్మే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. 'రైతే రాజు' అనే నినాదాన్ని నిబద్ధతతో అమలు చేస్తూ, ఆయన తన సుదీర్ఘ పాలనలో వ్యవసాయ రంగాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేసి సస్యశ్యామలమైన ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచసూత్రాల మార్గదర్శకం, ప్రతి రైతును ఒక సాగు నిపుణుడిగా మార్చే 'చాంపియన్ ఫార్మర్' విధానం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రైతుల జీవన ప్రమాణాలను పెంచాయి.

ముఖ్యంగా ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ, కొరండా మొక్కల సాగువంటి నూతన పద్ధతులకు హెక్టారుకు రూ.30 వేల రాయితీ ఇస్తూ, 'అన్నదాత సుఖీభవ' ద్వారా రూ.14,000 నేరుగా అందించి రైతులకు కొండంత అండగా నిలిచారు. అయితే, దురదృష్టవశాత్తూ వైసీపీ ఐదేళ్ల పాలనలో సాగురంగం కోలుకోలేని దెబ్బతిన్నది. అభివృద్ధి శూన్యం, అబద్ధాలే పెట్టుబడిగా సాగిన వైసీపీ పాలనలో పెట్టుబడి సాయం అందక, మద్దతు ధరలేక, చివరకు సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేయడంతో అన్నదాతలు ఆత్మహత్యలవైపు మళ్లారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతును దగా చేసిన జగన్‌రెడ్డి వైఫల్యాలను చెరిపివేస్తూ, నేడు మళ్లీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే వ్యవసాయ రంగాన్ని తిరిగి పట్టాలెక్కించి, రైతును సంపన్నుడిని చేసే దిశగా అడుగులు వేస్తోంది.

## పుంజుకున్న కూటమి వృద్ధి రేటు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం చంద్రబాబు గారి దార్శనికతతో మళ్లీ జవసత్వాలు నింపుకుంటోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే వ్యవసాయ రంగాన్ని ప్రగతి పథంలో నిలిపింది. గత వైసీపీ పాలనలో (2019-2024) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం తీవ్ర పతనాన్ని చవిచూసిందిబీ నాడు జగన్ రెడ్డి అనాలోచిత విధానాల వల్ల సాగు వృద్ధి రేటు కేవలం 10.22 శాతానికి పడిపోయి రైతు ఆదాయం పాతాళానికి చేరగా, మునుపటి చంద్రబాబు గారి పాలనలో (2014-19) ఉన్న 16.6శాతం వృద్ధిని కూడా కాపాడుకోలేకపోయారు. అయితే, 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల ఫలితంగా 2024-25 నాటికే వృద్ధి రేటు మళ్లీ 15.41శాతానికి పుంజుకుంది మరియు వ్యవసాయ జీవీఏ రూ.5,17,482 కోట్లకు పెరిగింది. రాబోయే 2025-26 ఆర్థిక సంవత్సరానికి 16.74శాతం వృద్ధిని, రికార్డు స్థాయి రూ. 6,02,728 కోట్ల జీవీఏను లక్ష్యంగా పెట్టుకుని చంద్రబాబు రైతు ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించారు. అంకెలే సాక్షిగా, జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సంక్షోభంలో కూరుకుపోయిన అన్నదాత, నేడు కూటమి ప్రభుత్వం అందిస్తున్న భరోసాతో మళ్లీ సంపన్నుడిగా మారుతున్నాడు.

## ధాన్యం కొనుగోళ్లలో రికార్డు

కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో నూతన రికార్డులను సృష్టించి అన్నదాతకు అసలైన 'ఆర్థిక భరోసా' కల్పిస్తోంది. 2024-25 సీజన్‌లో రికార్డు స్థాయిలో 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని, సుమారు రూ. 12,857.59 కోట్ల విలువతో 7.68 లక్షల మంది రైతుల నుండి కొనుగోలు చేసి రికార్డు సృష్టించింది.. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ. 1,674 కోట్ల పాత బకాయిలను వెంటనే విడుదల చేయడమే కాకుండా, ఇప్పుడు ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తూ పారదర్శక పాలనకు నిదర్శనంగా నిలిచింది. దీనికి పూర్తి భిన్నంగా, గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు తీవ్ర వంచనకు గురయ్యారుబీ రైతులకు అందాల్సిన సొమ్మును నెలల తరబడి పెండింగ్‌లో పెట్టి వారిని అప్పుల పాలు చేశారు. ధాన్యం అమ్మిన మూడు నెలల వరకు కూడా డబ్బులు జమకాక, ధాన్యం బకాయిలను గాలికి వదిలేసి రైతులను ఏడిపించిన జగన్ రెడ్డి వైఫల్యాల నుంచి, నేడు చంద్రబాబు అన్నదాతను విముక్తి చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారు.





## అన్నదాత సుఖీభవ

రైతులకు నిజమైన ఆర్థిక భరోసా కల్పించడమే ధ్యేయంగా నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అద్భుతంగా అమలు చేస్తోంది. ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ ఏటా ఒక్కో రైతుకు రూ. 20,000 (కేంద్రం రూ.6,000 రాష్ట్రం రూ.14,000) పెట్టుబడి సాయం అందిస్తూ చంద్రబాబు అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచారు. ఇప్పటికే 2025 ఆగస్టు 2న మొదటి విడతగా రూ. 3,174.43 కోట్లు, అలాగే నవంబర్ 19న రెండో విడతగా 46.85 లక్షల రైతు కుటుంబాలకు మరో రూ.3,135 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసి, కేవలం ఏడాదిలోనే రూ.6,310 కోట్లు అందించి రైతు ఇళ్లలో వెలుగులు నింపారు. దీనికి పూర్తి భిన్నంగా, గత జగన్‌రెడ్డి పాలనలో 'రైతు భరోసా' కేవలం కాగితాలకే పరిమితమైంది. రాష్ట్ర నిధులనుండి అరకొరగా రూ.7,500 మాత్రమే ఇస్తూ, పథకం పేరుతో భారీ ప్రచారం చేసుకున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో రైతుకు జరిగిన మేలు శూన్యం. ఆనాడు జగన్‌రెడ్డి చేసిన వంచనను చెరిపివేస్తూ, నేడు చంద్రబాబు ప్రతి పైసా నేరుగా రైతు ఖాతాకే చేరేలా చేస్తూ అసలైన రైతు పక్షపాతి అని నిరూపించుకున్నారు.

## డ్రిప్ ఇరిగేషన్‌తో సీమలో మార్పు

రాయలసీమ రత్నాల సీమగా మారాలంటే అది ఒక్క నారా చంద్రబాబు నాయుడు 'సూక్ష్మ సేద్యం' వల్లే సాధ్యమని నేడు మరోసారి నిరూపితమైంది. గత జగన్ రెడ్డి ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిగా అటకెక్కించింది. రాయితీలు నిలిపివేయడంతో ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ జాతీయస్థాయిలో

- (మిగతా వివరాలు 5లో)



సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల వారికి అందినప్పుడు ప్రజలు ఆనందంగా ఉంటారు. మరీ ముఖ్యంగా మైనార్టీ వర్గాల వారికి ప్రభుత్వాలు భద్రత కల్పించినప్పుడు సమాజంలో గౌరవంగా ఉంటారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లౌకిక విధానాలు అనుచరిస్తూ.. వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. మైనార్టీ వర్గాల గౌరవం, భద్రతను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.



# మతాన్నిమించిన మానవత్వం!

## కూటమి ప్రభుత్వంలోనే క్రైస్తవులకు గౌరవం.. భద్రత

సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల వారికి అందినప్పుడు ప్రజలు ఆనందంగా ఉంటారు. మరీ ముఖ్యంగా మైనార్టీ వర్గాల వారికి ప్రభుత్వాలు భద్రత కల్పించినప్పుడు సమాజంలో గౌరవంగా ఉంటారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లౌకిక విధానాలు అనుచరిస్తూ.. వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. మైనార్టీ వర్గాల గౌరవం, భద్రతను కాపాడటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

పాస్టర్ల గౌరవ వేతనం: 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్లకు గౌరవ వేతనం మొత్తం రూ.30 కోట్లు విడుదల చేస్తూ జీఓ 39 జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన 8,427 మంది పాస్టర్లకు 2024 మే నుంచి నవంబర్ వరకు గౌరవ వేతనాలను ప్రభుత్వం చెల్లించింది. తాజాగా పెండింగ్ రూ.51 కోట్లను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం హర్షణీయం. అంతే కాకుండా 44,812 మంది క్రైస్తవులకు రూ.22 కోట్ల ప్రభుత్వ సాయం అందించింది. 2025-26లో రూ.20 కోట్లు కేటాయించి 2 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. సీఈడీఎం కింద ఆధునీకరణకు రూ.5 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

### 977 చర్చిల నిర్మాణానికి టీడీపీ నాంది:

రాష్ట్రంలో 2014-19 మధ్య 977 చర్చిల నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సుమారు రూ.77 కోట్లు విడుదల చేసి 377 చర్చి నిర్మాణాలను పూర్తి చేసింది. ఆ తరవాత అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి కనీసం ఒక్క చర్చి నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంటూరు క్రిస్టియన్ భవన్ కోసం రూ.10 కోట్లు ఖర్చు చేసింది. సోమవారం సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు... అర్ధాంతరంగా నిలిచిపోయిన చర్చి భవనాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాదు త్వరలోనే గుంటూరు క్రిస్టియన్ భవన్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు.

### జెరూసలెం యాత్రీకులకు సాయం

ప్రతీ క్రైస్తవ భక్తుడు జెరూసలెం యాత్రకు వెళ్లాలనేది ఒక కల. చాలా మంది ఆర్థిక స్తోమత లేక వెళ్లలేకపోతున్నారు. వారి కలలను సాకారం చేస్తూ.. జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. కుటుంబ ఆదాయం రూ.3 లక్షల లోపు ఉంటే వారికి రూ. 60 వేలు ఇస్తుంది. కుటుంబ ఆదాయం రూ.3 లక్షలు దాటితే వారికి రూ.30 వేలు ఇస్తుంది. క్రిస్మస్ హైటీ కార్యక్రమ నిర్వహణకు కూటమి ప్రభుత్వం జిల్లాకు రూ.2 లక్షల చొప్పున విడుదల చేసింది. గత వైసీపీ ప్రభుత్వం మాత్రం జిల్లాకు రూ.30 వేలు మాత్రమే ఇచ్చేది.

### సొంత మతస్థులకు జగన్ నమ్మక ద్రోహం

జగన్మోహన్ రెడ్డి అధికారంలో సొంత మతస్థులనే నిండా ముంచారు. ఎన్నికల ప్రచారంలో బైబిల్ చేతబట్టి క్రైస్తవ ఓట్లు దండుకున్న జగన్.. అధికారంలోకి రాగానే మడమ తిప్పారు. బైబిల్ వ్యాఖ్యలకు విరుద్ధంగా సొంత చెల్లి, అమ్మతో విరోధం పెట్టుకున్నాడు. టీడీపీ హయంలో క్రైస్తవులకు ఇచ్చే పథకాలను రద్దు చేశారు. చర్చిల నిర్మాణాలకు నిధులు కేటాయించకుండా భవనాలను అర్థాంతరంగా నిలిపివేశారు. జగన్ ముఠా రాష్ట్రంలో అనేక చోట్ల చర్చి భూములను కబ్జా చేసింది. గత టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిన క్రిస్మస్ కానుకను రద్దు చేశాడు. క్రైస్తవ కార్పొరేషన్లు నీరు గార్చి స్వయం ఉపాధి అవకాశాలు లేకుండా చేశాడు.

ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం తరపున క్రిస్మస్ పండుగను మొదటి సారి నిర్వహించింది టీడీపీ ప్రభుత్వమే. మత సామరస్యాన్ని కాపాడటంలో సీఎం చంద్రబాబు నాయుడు ముందుంటారు. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువల్ని అందించిన ఏసు ప్రభు సందేశం ఎప్పటికీ మార్గ నిర్దేశం. క్రీస్తు బోధనలు, ఆయన చూపిన బాట మనందరికీ చిర స్థాయిగా రక్షణగా ఉంటుంది.


- మద్దిరాల జోసఫ్ ఇమాన్యుయేల్ (మ్యాని)


# కూటమి పాలనలో సేద్యం పండుగ


(4వ పేజీ తరువాయి)


1వ స్థానం నుంచి 4వ స్థానానికి పడిపోయి, సీమ రైతులను కరువు కోరల్లోకి నెట్టింది. అయితే, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాణం అయిన డ్రిప్ ఇరిగేషన్‌ను పునరుద్ధరించి, ఎస్సీ/ ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీని, సన్న, చిన్నకారు రైతులకు 90శాతం వరకు రాయితీని అందిస్తూ అభయం ఇచ్చారు. అంతేకాకుండా, రాయలసీమను ప్రపంచానికి 'హార్టికల్చర్ హబ్'గా మార్చాలనే లక్ష్యంతో కోటి ఎకరాల ఉద్యాన సాగు లక్ష్యాన్ని నిర్దేశించి, ఎకరాకు కనీసం రూ.లక్ష ఆదాయం వచ్చేలా 24 హార్టికల్చర్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నారు. జగన్‌రెడ్డి హయాంలో డ్రిప్ పరికరాల కోసం రైతులు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూడాల్సిన దుస్థితి నుంచి, నేడు చంద్రబాబు హయాంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఆటోమేషన్ సాగు వైపు రాయలసీమ అడుగులు వేస్తోంది.

### మద్దతు ధరలతో అన్నదాతకు అండ


రైతు పండించిన ప్రతి గింజకూ గిట్టుబాటు ధర కల్పిస్తూ అన్నదాతను ఆర్థికంగా దన్నుగా నిలబెడుతోంది. మార్కెట్ ఒడిదుడుకుల నుంచి రైతును కాపాడటానికి కూటమి ప్రభుత్వం ఇప్పటికే వివిధ పంటలకు మద్దతు ధరల రూపంలో రూ. 1000 కోట్లు విడుదల చేసి తన చిత్తశుద్ధిని చాటుకుంది. ముఖ్యంగా మామిడి రైతులకు రూ.260 కోట్లు, పొగాకుకు రూ.273 కోట్లు, మిర్చికి రూ.130 కోట్లు, మరియు ఉల్లి రైతులకు కిలోకు రూ.12 మద్దతు ధర ఇస్తూ రూ.100 కోట్లు కేటాయించి చంద్రబాబు రైతు పక్షపాతి అని నిరూపించుకున్నారు. కాఫీ రైతులకు కిలోకు రూ.50 అదనంగా ఇస్తూ, ఎకరానికి రూ. 5,000 సాయం అందించి గిరిజన రైతులకూ అండగా నిలిచారు. దీనికి పూర్తిభిన్నంగా, గత జగన్‌రెడ్డి పాలనలో మద్దతు ధర అనేది కేవలం 'ఉత్తుత్తి' మాటలకే పరిమితమైంది. సరైన ధర లేక టమాటా, ఉల్లి రైతులు తమ పంటను రోడ్లపై పారబోసినా వైసీపీ ప్రభుత్వం కనికరించలేదు. జగన్ హయాంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నిధులు పక్కదారి పట్టడంతో రైతులు దళారుల చేతిలో మోసపోయి రోడ్డునపడ్డారు. ఆనాడు జగన్ చేసిన దగాను చెరిపివేస్తూ, నేడు చంద్రబాబు పంట పండకముందే రైతుకు భరోసా ఇస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారు.

### చావు వార్తలనుంచి భరోసా పాలనకు

అన్నదాతల ఆత్మఘోష వినబడని జగన్ రెడ్డి 'రాక్షస పాలన'కు, రైతు ప్రాణానికి విలువిచ్చే చంద్రబాబు 'రామరాజ్యానికి' మధ్య తేడాను గణాంకాలే నిరూపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే, నమ్మకమైన పాలనతో రైతు ఆత్మహత్యలను ఏడాదికి 100 లోపుకే తగ్గించి చంద్రబాబు అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచారు. దీనికి భిన్నంగా, జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని శవయాత్రగా మార్చి, ఏకంగా 2,552 మంది రైతులను బలితీసుకున్నారు. నాడు ఏపీని దేశంలోనే రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానంలో, కౌలు రైతుల మరణాల్లో 2వ స్థానంలో నిలబెట్టిన జగన్ ది ముమ్మాటికీ 'రైతు ద్రోహమే'. ఆనాడు నిత్యం చావు వార్తలతో విలవిలలాడిన పల్లెలు, నేడు చంద్రబాబు భరోసాతో మళ్ళీ ధీమాగా సాగు బాట పడుతున్నాయి.

గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో దగాపడ్డ అన్నదాతకు, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక 'కల్పవృక్షం'లా మారింది. సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, గిట్టుబాటు ధరల హామీ, మరియు 'అన్నదాత సుఖీభవ' వంటి పథకాలతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం నేడు మళ్ళీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటోంది. అబద్ధపు ప్రచారాలతో పబ్బం గడుపుకునే వారికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ అభివృద్ధియే చెంపపెట్టు. తన అనుభవం, దార్శనికతతో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్న చంద్రబాబు, ఏపీని దేశానికే 'అన్నపూర్ణ'గా మళ్ళీ తీర్చిదిద్దబోతున్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రస్థానంలో, అన్నదాత మళ్ళీ రాజుగా నిలబడి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన స్థంభంగా మారుతారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇది కేవలం 18 నెలల మార్పు మాత్రమే కాదు, రాబోయే స్వర్ణాంధ్ర ప్రదేశ్‌కు బలమైన పునాది!


- అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్యే




తెలుగుదేశం అంటేనే బీసీలు. బీసీలంటేనే తెలుగుదేశం. అలాంటి బీసీల కోసం -పార్టీ ఆవిర్భావకుడు దివంగత ఎన్టీఆర్ నుంచీ సంక్షేమ పంథా కొనసాగుతోంది. అదే వారసత్వాన్ని చంద్రన్న సారథ్యంలోని కూటమి ప్రభుత్వమూ కొనసాగిస్తోంది. బీసీలకు పెద్దన్నగా.. బీసీ బాంధవుడిలా.. చంద్రన్న చేయిపట్టుకుని పురోగతివైపు నడిపిస్తున్నారు. బీసీ సంక్షేమానికి చంద్రన్న సారథ్యంలోని ప్రభుత్వాలు ప్రవేశపెట్టినన్ని పథకాలు.. బహుశ దేశ రాజకీయ చరిత్రలోనే మరే పార్టీ అమలుచేసి ఉండదన్నది సత్యదూరం కాదు.



# బీసీ సాధికారత (అట్ ద రేట్ ఆఫ్) చంద్రన్న

## ఎన్టీఆర్ నుంచీ కొనసాగుతున్న అదే సంక్షేమ పంథా

తెలుగుదేశం అంటేనే బీసీలు. బీసీలంటేనే తెలుగుదేశం. అలాంటి బీసీల కోసం -పార్టీ ఆవిర్భావకుడు దివంగత ఎన్టీఆర్ నుంచీ సంక్షేమ పంథా కొనసాగుతోంది. అదే వారసత్వాన్ని చంద్రన్న సారథ్యంలోని కూటమి ప్రభుత్వమూ కొనసాగిస్తోంది. బీసీలకు పెద్దన్నగా.. బీసీ బాంధవుడిలా.. చంద్రన్న చేయిపట్టుకుని పురోగతివైపు నడిపిస్తున్నారు. బీసీ సంక్షేమానికి చంద్రన్న సారథ్యంలోని ప్రభుత్వాలు ప్రవేశపెట్టినన్ని పథకాలు.. బహుశ దేశ రాజకీయ చరిత్రలోనే మరే పార్టీ అమలుచేసి ఉండదన్నది సత్యదూరం కాదు.

### కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత:

కూటమి సర్కారు పాలన మొదలై దాదాపు ఏడాదిన్నర దాటింది. పద్దెనిమిది నెలల పాలనా కాలంలో బీసీల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులేస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.39,007 కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.47,000 కోట్లు కేటాయించి.. బీసీ వర్గాలకు పెద్దపీట వేసింది.

### బీసీలకు పెద్దపీట :

గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే సామాజిక సంక్షేమ శాఖ నుండి బీసీ సంక్షేమాన్ని విభజించి, ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసింది. 1994లో టీడీపీ ప్రభుత్వంలోనే ప్రత్యేక శాఖకు చట్టబద్ధత కల్పించారు. అన్న నందమూరి తారకరామరావు 1987లో మొట్టమొదటిసారిగా బీసీలకు 20 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తే.. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు 34 శాతానికి పెంచి గ్రామస్థాయిలో రాజకీయావకాశాలు కల్పించారు.

### చేతివృత్తులకు అండగా..


నాయీ బ్రాహ్మణులు, మత్స్యకార్లు, చేనేతలు తదితర చేతివృత్తుల పరిరక్షణకు చంద్రన్న భారీగా నిధులు కేటాయించారు. ఉచిత విద్యుత్ కల్పించారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు, సెలూన్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతోంది. ఇందుకు ప్రభుత్వం రూ.450 కోట్లు వెచ్చిస్తోంది. బడ్జెట్‌లో చేనేతరంగ అభివృద్ధికి రూ.138.08 కోట్లు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్పుల కింద 3,377 కోట్లు కేటాయించారు.


ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించారు. టీడీపీ హయాంలో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ద్వారా 1.23 లక్షలమందికి రూ.2లక్షల రుణం అందించి, లక్ష రూపాయలు రాయితీనిస్తే.. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఫెడరేషన్‌ను రద్దుచేసి రూ.10వేలు చేతిలో పెట్టాడు. ఆదరణ పథకం కింద సెలూన్లలో ఉపయోగించే పరికరాలు, నాదస్వరానికి అవసరమయ్యే పరికరాలు 90 శాతం సబ్సిడీతో తెలుగుదేశం అందించింది. జగన్‌రెడ్డి వాటినీ నిర్వీర్యం చేశాడు. తిరుమలలో మహిళా క్షురకులను ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదే. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల్లో తల నీలాల కోసం చెల్లించే టోకెన్ మొత్తాన్ని స్థానిక క్షురకులకే ఇవ్వాలని చంద్రబాబు ఉత్తర్వులిచ్చి అమలు చేశారు. జగన్‌రెడ్డి వచ్చాక ఆ నిర్ణయాన్ని తుంగలో తొక్కారు. నాయీ బ్రాహ్మణ స్త్రీలకు బ్యుటీషియన్ కోర్సుల్లో చంద్రబాబు ఉచితంగా శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా కృషి చేశారు. 5.5 లక్షలమంది నాయీ బ్రాహ్మణుంటే.. 38 వేలమందికే చేదోడు పథకాన్ని అమలుచేసి జగన్‌రెడ్డి ద్రోహం చేశాడు. కూటమి ప్రభుత్వం దేవాలయాల్లో నాయీ బ్రాహ్మణులకు భృతిని పెంచాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే నెలవారీ భృతిని రూ.25 వేలకు పెంచుతూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 44, 6ఏ కేటగిరీ దేవాలయాల్లో కేశఖండన చేస్తున్న నాయీ బ్రాహ్మణులకు వర్తించేలా జీవో జారీ అయ్యింది.

### బీసీల అభివృద్ధికి -ఆదరణ 3.0

బీసీల ఆర్థిక అభివృద్ధికి పునఃప్రయత్నంగా "ఆదరణ 3" పథకాన్ని తెరపైకి తీసుకొచ్చింది కూటమి. గతంలో టీడీపీ హయాంలో 1997-99లో ఆదరణ-1, 2018-19లో ఆదరణ-2 పథకాలు విజయవంతంగా అమలయ్యాయి. 335 రకాల కులవృత్తిదారులకు అవసరమైన పరికరాలు 90 శాతం సబ్సిడీతో అందజేశారు. ఇప్పటికీ అదే దారిలో పయనిస్తూ, కూటమి ప్రభుత్వం అధునాతన పరికరాలను ఎంపిక చేసుకునే స్వేచ్ఛను లబ్ధిదారులకు కల్పించి, వారికే అవసరమైన సాంకేతిక సామాగ్రి అందేలా చర్యలు చేపట్టింది. 2014-19 మధ్యకాలంలో రూ.964 కోట్ల వ్యయంతో 135 కులాలకు చెందిన నాలుగు లక్షల మందికి 90శాతం సబ్సిడీతో ఆదరణ పథకం అమలులోకి తీసుకొచ్చారు. వృత్తుల ఆధారంగా రూ.10,000, రూ.20,000, రూ.30,000 విలువైన పనిముట్లు అందజేశారు. కల్లు గీత కార్మికులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, గొర్రెల కాపరులు, వడ్డెర, భవన నిర్మాణ కార్మికులు, నాయి బ్రాహ్మణులు, రజకులు, చేనేత కార్మికులు, టైలర్లు, పాల వ్యాపారులు, ఎలక్ట్రీషియన్లు వంటి వేలాది మంది లబ్ధిదారులుగా నిలిచారు. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్స్, బీసీ భవనాలకు నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా గీత కులాలకు 10 శాతం మద్యం దుకాణాల్లో వాటా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గంలో 4 జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేసి, వాటికి 50శాతం సబ్సిడీతో తోడ్పాటు అందిస్తున్నారు. 80 వేలమంది మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఇవ్వాలని, గొర్రెలు, పాడి గేదెలు, పశువులకు రుణాలు ఇవ్వాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ముఖ్యంగా ఆదరణ 3.0 పథకానికి ఈ ఏడాది రూ.1,000 కోట్లు కేటాయించడం ద్వారా బీసీలకు మరింత స్థిరమైన భవిష్యత్తు నిర్మాణానికి దారితీస్తుంది.

- గౌతు శిరీష, ఎమ్మెల్యే





యువత భవిష్యత్, దేశ ఆర్థిక వృద్ధి ప్రధానంగా పట్టణాలతోనే ముడిపడి ఉంటుంది. అలాంటి పట్టణాలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. యువతకు ఉపాధిని దూరంచేసి ఆర్థిక రంగానికి తీరని లోటు తెచ్చింది. జగన్ తీసుకున్న కొన్ని విధానపరమైన నిర్ణయాలతో పట్టణ ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అనేక సంస్కరణలకు పురుడు పోసింది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే కృతనిశ్చయంతో పట్టణాల్లో ఎంఎస్ఎంఈలు నెలకొల్పింది. యువనేత నారా లోకేష్ పెట్టుబడులు వేటతో పట్టణాల్లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారు.

# కూటమి పాలనలో పట్టణ వికాసం!

- సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీతో లాభాలు
- అన్న క్యాంటీన్లతో 7 కోట్లమంది ఆకాలి తీర్చిన సర్కారు
- టిడ్కో ఇళ్లతో పట్టణ పేదల సొంతింటి కల సాకారం
- అమృత్ పథకం పట్టణాల్లో మౌలిక సదుపాయాలు

యువత భవిష్యత్, దేశ ఆర్థిక వృద్ధి ప్రధానంగా పట్టణాలతోనే ముడిపడి ఉంటుంది. అలాంటి పట్టణాలను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. యువతకు ఉపాధిని దూరంచేసి ఆర్థిక రంగానికి తీరని లోటు తెచ్చింది. జగన్ తీసుకున్న కొన్ని విధానపరమైన నిర్ణయాలతో పట్టణ ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అనేక సంస్కరణలకు పురుడు పోసింది. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే కృతనిశ్చయంతో పట్టణాల్లో ఎంఎస్ఎంఈలు నెలకొల్పింది. యువనేత నారా లోకేష్ పెట్టుబడులు వేటతో పట్టణాల్లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారు.

## చెత్తనుంచి సంపద సృష్టి:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర క్యాబినెట్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ విధానాన్ని ఆమోదించింది. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో వ్యర్థాలనుంచి సంపద సృష్టించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో పట్టణాల్లో మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అవసరాలు, ప్రత్యేక టాస్క్ ఫోర్సులు, సర్క్యులర్ ఎకానమీ ఇంటరాక్టివ్ ఆర్థిక డాష్‌బోర్డ్‌లు ఉంటాయి. ఈ విధానం వ్యర్థాల నుండి సంపద ఉత్పత్తిపై దృష్టి సారించి ఎంఎస్ఎంఈలను స్థాపించడానికి పెద్దఎత్తున అవకాశాలను కూడా సృష్టిస్తుంది. యువతకు ఉపాధి కల్పిస్తుంది.

## అన్నక్యాంటీన్లు:

పట్టణాల్లో ఉండే అసంఘటిత కార్మికులు, నిరుపేదలు, వలస కార్మికుల ఆకలి తీర్చడానికి కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లు పునరుద్ధరించింది. రాష్ట్రవ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 7 కోట్ల పేద ప్రజల ఆకలి తీర్చారు. కొత్త ఏడాదిలో మరో 70 అన్న క్యాంటీన్లు ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, నాణ్యత, పారదర్శకతను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం.. అడ్వైజరీ కమిటీలను ఏర్పాటు చేసింది. ఇంతటి మహత్తరమైన కార్యక్రమంపైనా వైసీపీ అనేక ఆరోపణలు చేస్తోంది. జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు రద్దు చేసి కోట్ల మంది ప్రజల పొట్టగొట్టారు.

## ప్లాస్టిక్‌రహిత రాష్ట్రమే లక్ష్యం:

ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్‌రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 17 మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించింది. ఏపీ సచివాలయాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీగా మార్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 7 వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పారు. మరో 75 వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో 210 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటుకు ఈ నెలలోనే ప్రభుత్వం రూ.33.6 కోట్లు విడుదల చేసింది. ఇంటింటికి చెత్త సేకరణ కోసం 2000 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసింది. గత ప్రభుత్వం విడిచిపెట్టిన సుమారు 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగిస్తోంది.

## నాలా చట్టం రద్దు:

వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మళ్లించడానికి కఠినంగా ఉన్న నాలా చట్టం రద్దు ముసాయిదా బిల్లును మంత్రిమండలి ఆమోదించింది. పట్టణాభివృద్ధి సంస్థల్లో ఎక్స్‌టర్నల్ డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేస్తారు. అలా వచ్చే మొత్తాన్ని ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద రోడ్లు, ఫ్లై ఓవర్లు, ప్రాంతీయ పార్కులు, ఇతర నగర సౌకర్యాలు కల్పించేందుకు ఖర్చు చేస్తారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994లోని సబ్ సెక్షన్ 3లో సబ్ సెక్షన్ 60కింద అదనంగా మరో క్లాజ్ చేరుస్తూ ఆర్డినెన్స్ రూపొందించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలియజేసింది.

## టిడ్కో ఇళ్లతో సొంతింటి కల సాకరం:

పట్టణ పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడానికి 2014లో టీడీపీ ప్రభుత్వం టిడ్కో ప్రాజెక్టు తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల ఇళ్లు నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుంది. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం 4.40 లక్షల ఇళ్లను రద్దు చేసి నిర్మాణంలో ఉన్న ఇళ్లపై అనేక అవకతవకలకు పాల్పడింది. ఇళ్లు ఇవ్వకుండానే లబ్ధిదారుల పేర్లతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టిడ్కో ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెట్టింది. వచ్చే ఏడాది జూన్‌నాటికి 2,61,640 ఇళ్లు పూర్తి చేయనుంది. మౌలిక వసతులకు, పెండింగ్ బకాయిల చెల్లింపునకు మొత్తం రూ.7,280 కోట్లు విడుదల చేయనున్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర:

రాష్ట్రంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రాన్ని ప్లాస్టిక్-ఫ్రీ, వ్యర్థాలులేని రాష్ట్రంగా మార్చాలని లక్ష్యం పెట్టుకున్నారు. 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ద్వారా పొడిచెత్తను సేకరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో 3.91 లక్షల ఇళ్లలో హోం కంపోస్ట్ తయారు చేస్తున్నారు. రూరల్ ప్రాంతంలో 3.30 లక్షల ఇళ్లలో హోం కంపోస్ట్ చేస్తున్నారు. బహిరంగ మల విసర్జన రహిత (ఓడీఎఫ్) గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఇంటికి మరుగు దొడ్లు కట్టిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి సీఎం చంద్రబాబు చేతులు మీదుగా అవార్డులు ఇస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయిలో 696 అవార్డులు, జిల్లాస్థాయిలో 1257 అవార్డులు ఇచ్చారు.


## పట్టణాల్లో మౌలిక సదుపాయాలు:

పట్టణాల్లో మెరుగైన తాగునీరు, డ్రైనేజీ సదుపాయాల కోసం అమృత్ పథకం కింద రూ.10 వేల 319 కోట్లు కేటాయించింది. ఈ నిధులు ద్వారా మున్సిపాలిటీల్లో సుమారు 281 ప్రాజెక్టులు పూర్తి చేస్తారు. ఏపీయూఎఫ్ఐడీసీ, పబ్లిక్ హెల్త్, గ్రీన్ బిల్డింగ్స్ కార్పొరేషన్లకు ఈ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. అంతేకాకుండా ఈ నెలలోనే మున్సిపాలిటీలకు 15వ ఆర్థిక సంఘం రూ.280 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులతో మున్సిపాలిటీలను మరింత బలోపేతం చేస్తారు. గత ప్రభుత్వ హయంలో కేంద్ర ప్రభుత్వ నిధులను వాడుకోవడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భారీ అవినీతికి పాల్పడి కేంద్రంతో మొట్టికాయలు వేయించుకున్నాడు.

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మున్సిపల్ కార్మికులకు సకాలంలో జీతాలిచ్చి వారి గౌరవాన్ని కాపాడుతోంది. పారిశుద్ధ్య కార్మికులకు కోటి రూపాయలు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ.25లక్షల వరకు బీమా కల్పిస్తోంది. పట్టణాల్లో 2029 నాటికి 39శాతం, 2047 నాటికి 50శాతం గ్రీన్ కవర్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. వైసీపీ హయంలో చెత్తపై వేసిన పన్నును కూటమి ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. జగన్ హయంలో నిధులు లేక విలవిలలాడుతున్న మున్సిపాలిటీలకు కూటమి ప్రభుత్వం నిధులు సమకూర్చి ఊపిరి పోసింది.

- నీలం నాయుడు,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్





“వైద్యో నారాయణో హరి” అంటే వైద్యులు దేవుడితో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు ప్రాణాలను కాపాడి పునర్జన్మనిస్తారు. అందుకే -వైద్యుడిని భగవంతునితో పోల్చేది. ఈ నానుడి వైద్య వృత్తి గొప్పతనాన్ని, ప్రాణాన్ని నిలబెట్టేవారి శక్తిని, మానవ సేవలో వారి నిస్వార్థతను తెలియచేస్తోంది. ఐదేళ్లపాటు రాక్షసపాలన సాగించిన వైసీపీ అంతమై.. చంద్రబాబు గద్దెనెక్కిన తరువాత ‘వైద్య సేవలో భగవంతుడి’ పాత్రే పోషిస్తోంది!



# వైద్యో నారాయణో కూటమి!

- పేదల ఆరోగ్యానికి సర్కారు భరోసా
- ఎన్టీఆర్ వైద్య సేవతో అనిర్వచనీయ సేవ
- పేదలకు ఉచిత వైద్య సేవల పెంపు
- దశలవారీగా ఆరోగ్యశ్రీ బకాయిల చెల్లింపు
- నెట్‌వర్క్ ఆసుపత్రులపై తిరిగొచ్చిన నమ్మకం
- గ్రామీణ రోగులకు జాతీయస్థాయి వైద్యం

“వైద్యో నారాయణో హరి” అంటే వైద్యులు దేవుడితో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు ప్రాణాలను కాపాడి పునర్జన్మనిస్తారు. అందుకే -వైద్యుడిని భగవంతునితో పోల్చేది. ఈ నానుడి వైద్య వృత్తి గొప్పతనాన్ని, ప్రాణాన్ని నిలబెట్టేవారి శక్తిని, మానవ సేవలో వారి నిస్వార్థతను తెలియచేస్తోంది. ఐదేళ్లపాటు రాక్షసపాలన సాగించిన వైసీపీ అంతమై.. చంద్రబాబు గద్దెనెక్కిన తరువాత ‘వైద్య సేవలో భగవంతుడి’ పాత్రే పోషిస్తోంది!

ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఆరోగ్య సంరక్షణ విషయంలో రాజకీయాలు కాకుండా బాధ్యత ప్రధానంగా ఉండాలన్న దృక్పథంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆరోగ్యరంగాన్ని ప్రచార సాధనంగా కాకుండా, ప్రజల ప్రాణాలతో ముడిపడివున్న కీలక అంశంగా ప్రభుత్వం చూస్తోంది. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఆరోగ్యశ్రీ పథకాన్ని ‘ఎన్టీఆర్ వైద్య సేవ’గా పునరుద్ధరించి.. సకాలంలో ఉచిత వైద్య సేవలు అందించే అద్భుత వ్యవస్థను ఆవిష్కరించింది.

### ఆరోగ్యశ్రీ బకాయిలు క్లియర్... లబ్ధిదారుల పెంపు

వైసీపీ హయాంలో పేరుకుపోయిన వేల కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలను దశలవారీగా చెల్లించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంది. 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.4,290 కోట్ల వ్యయంలో ఇప్పటికే రూ.3,732 కోట్లకుపైగా చెల్లింపులు చేసి, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించింది. నెలకు సగటున రూ.400 కోట్లకు పైగా ఖర్చు చేస్తూ, పేదలకు వైద్యం విషయంలో ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కేవలం బిల్లుల చెల్లింపుల విషయంలోనే కాక, లబ్ధిదారుల సంఖ్యలోనూ గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. గతంలో ఏడాదికి 12.53 లక్షలమంది మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందితే, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సంఖ్య 13.42 లక్షలకు పెరిగింది. అంటే దాదాపు 90 వేలమందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవల్ని పొందారు. ఇక్కడే వైసీపీ దుర్మార్గ ప్రభుత్వ పాలనకు కూటమి పాలనకు మధ్య వ్యత్యాసం స్పష్టమయ్యేది!

### పేదల ఆరోగ్య భద్రతకు బలమైన కవచం

కూటమి తీసుకున్న మరో కీలక నిర్ణయం ఎన్టీఆర్ వైద్యసేవా చికిత్సా పరిమితి పెంపు. గతంలో రూ.2 లక్షలకే పరిమితమైన ఉచిత చికిత్సను రూ.5 లక్షలకు పెంచడం ద్వారా పేదలకు నిజమైన భరోసా కల్పించింది కూటమి. అంతేకాదు, 1.43 కోట్ల పేద కుటుంబాలకు రూ.25 లక్షల వరకు హైబ్రిడ్ ఆరోగ్య భరోసా అందించే విధానాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా అమలు చేస్తోంది. గుండె, కిడ్నీ, క్యాన్సర్‌వంటి ఖరీదైన చికిత్సలు సహా 2,200కు పైగా వైద్య సేవలు ఈ పథకంలో కవర్ అవడంతో ఇది ఎంతోమంది పేదల ఆరోగ్యానికి భద్రతగా నిలిచింది.

### గ్రామీణ రోగులకు జాతీయస్థాయి వైద్యం


గ్రామీణ ప్రాంత ప్రజలకూ కార్పొరేట్ వైద్యం అందించే ఉద్దేశంతో, జాతీయస్థాయి ఆసుపత్రుల్లో చికిత్స అందేలా కూటమి సర్కారు చర్యలు తీసుకుంది. ఇప్పటికే 7,523 మంది గ్రామీణ రోగులకు రూ.124 కోట్లు విడుదల చేసి, వారి ప్రాణాలను కాపాడింది. జిల్లా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఎన్టీఆర్ వైద్య సేవ డెస్కులు, చికిత్స అనంతర ఫాలో-అప్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మంది గ్రామీణ ప్రజలు సకాలంలో వైద్యాన్ని పొందుతున్నారు.

### వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ - ప్రచారానికే పరిమితం..

జగన్ హయాంలోని ‘వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ’ పరిస్థితిని ప్రజలు ఇంకా మరిచిపోలేదు. రూ.25 లక్షల ఉచిత చికిత్స అంటూ ప్రచారం చేసిన జగన్, వాస్తవంగా నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.2,700 కోట్ల బకాయిలను, సీఎంఆర్ఎఫ్‌కు మరో రూ.200 కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టాడు. ఫలితంగా జగన్ హయాంలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా రోగులకు వైద్యం అందని పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రులు “సగం మీరు చెల్లించాలి- సగం ఆరోగ్యశ్రీ” అనే నిబంధనలు పెట్టాల్సి వచ్చింది. కొన్నిచోట్ల రాజకీయ సిఫార్సులు ఉన్నవారికే వైద్యం లభించింది. జగన్ పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పులు చేసి చికిత్స పొందాల్సిన దుస్థితి ఏర్పడింది. గ్రామీణ పీహెచ్‌సీలు నిర్వీర్యమై, కనీస మందులు కూడా లభించని పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కింద ఇచ్చిన రూ.1,500 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించకుండా, లోగోలు-ఫోటోల వివాదాలతో కేంద్రంతో ఘర్షణకు దిగిన జగన్ అహంకారం.. చివరికి పేదల ఆరోగ్యానికే శాపంగా మారింది. హెచ్చరికలు వచ్చినా పట్టించుకోని వైఖరి ప్రజలకు తీవ్ర నష్టం చేసింది. ఇప్పుడు అదే జగన్ ‘ఆరోగ్యశ్రీ ఆగిపోయింది’ అంటున్నాడే కానీ ఎన్టీఆర్ వైద్యసేవతో పునరుజ్జీవనం పొందిందనే నిజాన్ని చెప్పలేకపోతున్నాడు. ఐదేళ్లలో ఆరోగ్య శ్రీ బకాయిలు క్లియర్ చేయని వ్యక్తి, కొద్ది నెలల్లోనే వ్యవస్థను గాడిలో పెట్టిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం అంటే అది ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమనే చెప్పాలి. జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ ఒక నినాదం మాత్రమే. కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ వైద్య సేవ పేదలకు నిజమైన రక్షణ కవచం. పేదల ప్రాణాలతో రాజకీయాలు చేయడం కాదు, బాధ్యతగా పాలన చేయడమే ప్రజాస్వామ్యం అది కూటమితోనే సాధ్యం అని నేడు ఏపీ ప్రజలు గర్వంగా చెబుతున్నారు.

**- బెండాళం అశోక్, ఎమ్మెల్యే**





*మారుతున్న కాలానికి అనుగుణంగా పాలననూ ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని గుర్తించి, నూతన సాంకేతికతను ప్రజల సేవలోకి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, ఐటీ ఆధారిత పాలనకు రాష్ట్రం మరోసారి దిశానిర్దేశం చేస్తోంది. ఈ క్రమంలో ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తూ పాలనలో ఎన్నో సంస్కరణలను అమలు చేస్తున్నారు.*



# మన చేతిలో మన మిత్ర!
# మన మిత్రలో మన ప్రభుత్వం!!

మారుతున్న కాలానికి అనుగుణంగా పాలననూ ఆధునికీకరించాల్సిన అవసరం ఉందని గుర్తించి, నూతన సాంకేతికతను ప్రజల సేవలోకి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, ఐటీ ఆధారిత పాలనకు రాష్ట్రం మరోసారి దిశానిర్దేశం చేస్తోంది. ఈ క్రమంలో ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తూ పాలనలో ఎన్నో సంస్కరణలను అమలు చేస్తున్నారు. దేశంలో ఎవరూ ఊహించని విధంగా తొలిసారి వాట్సాప్ గవర్నెన్స్‌కు లోకేష్ నాంది పలకడం ద్వారా, దార్శనికతలో తండ్రికి తగ్గ తనయుడిగా మరోసారి నిరూపించుకున్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ సేవలు ప్రజల చేతుల్లోకి రావాలన్నదే ఈ ఆలోచన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

## మన మిత్ర -వాట్సాప్ గవర్నెన్స్

జనవరి 30, 2025న ప్రారంభమైన 'మన మిత్ర' (వాట్సాప్ గవర్నెన్స్) కేవలం వాట్సాప్‌లో "హాయ్" అని టైప్ ప్రభుత్వ సేవలు ప్రజల చేతిల్లోకి వస్తున్నాయి. ప్రజలకు ప్రభుత్వ సేవలను సంపూర్ణంగా, సీమ్‌లెస్‌గా అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ప్రారంభంలో 161 సేవలతో మొదలైన మన మిత్ర, నేడు 500 పైగా సేవలను వాట్సాప్‌లోనే అందిస్తోంది. రానున్న రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖలు ఈ వాట్సాప్ గవర్నెన్స్‌లో అనుసంధానమై, అన్ని ప్రభుత్వ ధృవపత్రాలు కూడా ప్రజలకు వాట్సాప్ ద్వారానే అందనున్నాయి. పార్టీలు, రాజకీయ భేదాలు, వివక్ష ఏవీ లేకుండా, పూర్తిగా పారదర్శకంగా ప్రతి పౌరుడికీ సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం.

మన మిత్ర ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు, పథకాలు, సమాచారాన్ని నేరుగా అందిస్తున్నారు. వాట్సాప్ అందరికీ సుపరిచితమైన ప్లాట్‌ఫాం కావడంతో, సేవల వినియోగం మరింత సులభమైంది.



ప్రజలు తమ సమస్యలను వాట్సాప్ ద్వారానే తెలియజేయవచ్చు, వాటిపై ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది. దీని వల్ల గవర్నెన్స్‌లో పారదర్శకత పెరిగి, ప్రజల నమ్మకం మరింత బలపడింది. ఒక బటన్ క్లిక్ చేయడం ద్వారా ఆహారం, టాక్సీలు, సినిమా టిక్కెట్లను ఆర్డర్ చేయగలిగినట్లే... వారు ప్రభుత్వ సేవలను కూడా సులభంగా పొందగలగాలి అనేదే యువనేత లోకేష్ గారి ఆశయం. ఇప్పటికే కుల, ఆదాయ, వివాహ సర్టిఫికేట్లు, కరెంట్, ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, కొత్త కనెక్షన్‌లు, బస్సు టికెట్లు, దేవాలయ దర్శనం టికెట్లు, పరీక్ష హాల్ టికెట్లు, ఫిర్యాదుల పరిష్కార సేవలు, వాటర్ కనెక్షన్‌లు, ట్రేడ్ లైసెన్స్ మొదలగు మున్సిపల్ సేవలు, రెవెన్యూ సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు, హోంశాఖ సేవలు ఇలా ఎన్నో పౌర సేవలను మన మిత్ర ద్వారా ప్రజలు వినియోగించుకుంటున్నారు.

## ఒకప్పుడు అలా- ఇప్పుడు ఇలా

ఒకప్పుడు ఏ సర్టిఫికేట్ కావాలన్నా, బిల్లులు చెల్లించాలన్నా, చిన్న పనికైనా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. గంటల తరబడి అధికారుల కోసం వేచి ఉండేవారు. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు, కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం ఏడు నెలల వ్యవధిలోనే వాట్సాప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇది ఆంధ్రప్రదేశ్‌ను పేపర్‌లెస్ గవర్నెన్స్ వైపు తీసుకెళ్లే స్పష్టమైన నిదర్శనం. ప్రజలు ఇకపై ప్రభుత్వ కార్యాలయాల ముందు గంటల తరబడి నిలబడాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే ప్రభుత్వ సేవలను పొందగలుగుతున్నారు.


## 'మన మిత్ర'కు జాతీయ మీడియా ప్రశంసలు

వాట్సాప్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను చూసి జాతీయ మీడియా సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. 2025 అక్టోబర్ 7న ఢిల్లీలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్‌ను ప్రముఖ జర్నలిస్ట్ రాజ్‌దీప్ ఇంటర్వ్యూ చేసి, వాట్సాప్ గవర్నెన్స్‌పై అభినందనలు తెలిపారు. పాలనలో ఇలాంటి నూతన సంస్కరణలు, ఆవిష్కరణలు తీసుకురావడం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వానికే సాధ్యమని ప్రశంసలు కురిపించాయి.

మన మిత్ర -వాట్సాప్ గవర్నెన్స్ కేవలం ఒక టెక్నాలజీ ప్రాజెక్ట్ కాదు. ఇది ప్రజల పాలనలో భాగస్వామ్యం, ప్రభుత్వ సేవలను ప్రజల గడప వద్దకు తీసుకువచ్చిన ఒక విప్లవాత్మక అడుగు. ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలిపే ఈ సంస్కరణ, భవిష్యత్తులో మరింత విస్తరిస్తూ ప్రజల జీవితాలను సులభతరం చేయనుంది.

**- యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యే**





కరువు సీమలో సిరుల పంటలు పండుతున్నాయి. కోనసీమకు తీసిపోని విధంగా రాళ్ల సీమ నేడు రతనాల సీమైంది. వలసలు ఆగిపోయి స్థానిక యువత స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సాగునీటి ఇబ్బంది లేకుండా డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలోనే సీమ జిల్లాలు అగ్రభాగాన నిలుస్తున్నాయి. శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి చెరువులు నేడు జలకళలతో కలకల లాడుతున్నాయి. ఇదంతా సీమ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలమైన ఆలోచనతోనే సాధ్యమైంది.



# రాళ్ల నేలలో రతనాల పంట!

## కరవు సీమకు హార్టీకల్చర్ హోదానిచ్చిన కూటమి



కరువు సీమలో సిరుల పంటలు పండుతున్నాయి. కోనసీమకు తీసిపోని విధంగా రాళ్ల సీమ నేడు రతనాల సీమైంది. వలసలు ఆగిపోయి స్థానిక యువత స్థానికంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సాగునీటి ఇబ్బంది లేకుండా డ్రిప్ ఇరిగేషన్‌లో దేశంలోనే సీమ జిల్లాలు అగ్రభాగాన నిలుస్తున్నాయి. శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి చెరువులు నేడు జలకళలతో కలకల లాడుతున్నాయి. ఇదంతా సీమ రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలమైన ఆలోచనతోనే సాధ్యమైంది. నేడు సీమలో ఫ్యాక్షన్ పగలు లేవు, వలస బాటలు లేవు.

నీళ్లు ఇస్తే బంగారం పండించే రైతులున్న రాయలసీమలో మరింత సాగు విస్తీర్ణం పెంచే దిశగా సీఎం చంద్రబాబు 1995 నుంచే ప్రోత్సహించేలా కార్యక్రమాలు రచించారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, కేసీ ఆధునీకరణ వంటి అనేక ప్రాజెక్టులకు సంస్కరణలు తీసుకొచ్చారు. ప్రాజెక్టులు వేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. రికార్డ్ టైంలో పోలవరం కుడికాలవ పట్టిసీమను పూర్తిచేసి కృష్ణా డెల్టా కాపాడారు. శ్రీశైలం నుంచి ఇవ్వాల్సిన నీటిని రాయలసీమ నాలుగు జిల్లాల సాగుకు వినియోగించి సీమ పచ్చబడేలా చేశారు. డ్రిప్ ఇరిగేషన్ తీసుకొచ్చి ఉద్యాన పంటలకు రాయలసీమ హబ్‌గా మారే విధంగా కృషి చేశారు. చెప్పుకుంటూ పోతే చాంతాడంత చరిత్ర ఉందన్నట్టు రాయలసీమ అభివృద్ధి వికాసంలో చంద్రబాబు పాత్ర కీలకం. కూటమి ప్రభుత్వం రాయలసీమకు ప్రత్యేకంగా రూ.3870 కోట్లు ఖర్చు చేసి దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేశారు. 738 కి.మీ రాయలసీమలో కృష్ణా జలాలను పారించారు. శ్రీశైలం ప్రాజెక్టుకు రక్షణ రూ.205 కోట్లు కేటాయించారు.

### మౌలిక వసతులకు పెద్దపీట:

రాయలసీమలోని ప్రతి జిల్లాలో ఎయిర్ పోర్టు ఉండేలా శ్రీకారం చుట్టారు. కర్నూలు ఎయిర్ పోర్టు నిర్మాణం, కడప, తిరుపతి ఎయిర్ పోర్టుల ఆధునీకరణ చేపట్టారు. అనంతపురం అమరావతి ఎక్స్‌ప్రెస్ వేకి శ్రీకారం చుట్టారు. వెనకబడిన రాయలసీమ జిల్లాల్లో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి నియోజకవర్గానికి పారిశ్రామిక పార్క్‌వంటివి ఏర్పాటు చేస్తూ ప్రతి జిల్లాకు ప్రగతి బాటలు విస్తరింపజేసింది. 17 నెలల్లో ఇప్పటికే రాష్ట్రంలో రూ.3.52 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను ఆర్జించి, 1.74 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేసింది. 2014 –19 మధ్యకాలంలో అనంతపురానికి కియా తీసుకురావడం ద్వారా 13 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించాయి. ప్రభుత్వానికి దాదాపు రూ.10 వేల కోట్ల ఆదాయం లభించింది. స్థానికంగా రూ.5 లక్షలు లేని ఎకరం భూమి నేడు రూ.50 లక్షలకు పలుకుతుంది. కియా పరిశ్రమ చుట్టముట్టూ 50 కి.మీ. పరిధిలో అనుబంధ పరిశ్రమలు రావడంతో నేడు అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమ అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఓర్వకల్లు, కొప్పర్తిలో రూ.5 వేల కోట్లతో పారిశ్రామిక వాడల అభివృద్ధికి కృషి చేశారు. ఇప్పటికే రూ.25వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయి. ఇదే కాకుండా దాదాపు 94 పరిశ్రమలు రాయలసీమ నాలుగు జిల్లాల్లోనూ ఏర్పాటవుతున్నాయి. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం కాబోతోంది. డ్రోన్ సిటీ ఏర్పాటుతో 40 వేలకు పైగా ఉద్యోగావకాశాలు రాబోతున్నాయి. తిరుపతి జిల్లాల్లో దేశంలో తొలిసారి స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తున్నారు.

### గత ప్రభుత్వంలో ఐదేళ్ల అంధకారం:

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహరించింది. 2021 నవంబర్ 18న వైసీపీ అధినేత సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 42 మంది ప్రాణాలు కోల్పోయారు. వైసీపీ ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. రాయలసీమలోని అత్యంత కీలకమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్వహణకు సైతం నిధులు ఇవ్వలేదు. కియా పరిశ్రమకు అనుబంధంగా రావాల్సిన 19 పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నాడు. రాయలసీమలో వలసలు పెరిగేలా ఫ్యాక్షన్‌ను పెంచి పోషించాడు. అప్పర్ భద్ర నిర్మిస్తున్నా అడ్డుకోలేదు. జగన్ పాలనలో రాయలసీమ పురోగమని దిశగా కాకుండి తిరోగమని దిశగా పయనించింది. డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసి రాయలసీమ రైతులకు తీరని ద్రోహం చేశాడు. ఇలా రాయలసీమకు ఉపయోగపడే ఏ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయలేదు. కనీసం జమ్మలమడుగులో ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసిన పనులకు రూ.10 కోట్లు అయినా విడుదల చేయని అసమర్థుడు జగన్. సీమ యువతకు ఉపాధి లేకుండా చేశాడు. సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశాడు.


### కూటమి పాలనలో ప్రగతి పరుగులు

కర్నూలు జిల్లా పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు ఆహారశుద్ధి రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. రాయలసీమలో 10 టమోట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశాం. రాయలసీమలో 10,000 రైతులకు రూ.50 కోట్ల వ్యయంతో సబ్సిడీపై హైబ్రిడ్ వంగ విత్తనాల సరఫరా చేశాం. కర్నూలు జిల్లాలో పరిశ్రమల నీటి అవసరాలు తీర్చేందుకు రూ.200 కోట్లతో 57 కి. మీ. పైపులైన్ నిర్మించబోతున్నాం. దాదాపు రూ.లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు రాయలసీమ జిల్లాకు రాబోతున్నాయి. కర్నూలులోని ఓర్వకల్లులో విమానాశ్రయం రాత్రివేళల్లో విమానాల రాకపోకలకు వీలుగా రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తున్నాం. కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ.120 కోట్లతో కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణ పనులు సాగుతున్నాయి. బద్వేలు– నెల్లూరు మధ్య రూ. 3653 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జమ్మలమడుగు ఉక్కు పరిశ్రమలకు టెండర్లు పిలిచాం. పనులు ప్రారంభించాం. ఇలా అన్ని రంగాల్లో వెనకబడిన రాయలసీమను ప్రగతి పథంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ 18 నెలల కాలంలో కృషి చేశారు. మరింత కృషి చేస్తూ సంస్కరణలు, పెట్టుబడులకు రాయలసీమకు తీసుకొస్తున్నారు.

ఇలా 18 నెలల పాలనలో యువగళంలో మంత్రి నారా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేసి చూపించారు. రాయలసీమకు చెప్పిన విధంగా అభివృద్ధిని చేసి చూపిస్తున్నారు. మాట ఇవ్వడమే కాదు ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తున్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా, సోలార్ హబ్ గా, డ్రోన్ సిటీగా తీర్చిదిద్దేలా కూటమి పాలనలో కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

- అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే






*రహదారుల నిర్మాణంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని నమ్మి... గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అనేక రోడ్లను బాగు చేస్తూ... ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ... ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 18 నెలలుగా పాలన సాగిస్తున్నారు. టైం చెప్పి మరి రోడ్లు పూర్తి చేసి విజనరీ మార్క్ పాలనను చూపించారు.*

# ప్రగతికి హైవే.. ఏపీ!

రహదారుల నిర్మాణంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని నమ్మి... గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అనేక రోడ్లను బాగు చేస్తూ... ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ... ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 18 నెలలుగా పాలన సాగిస్తున్నారు. టైం చెప్పి మరి రోడ్లు పూర్తి చేసి విజనరీ మార్క్ పాలనను చూపించారు.

## యుద్ధప్రాతిపదికన రహదారుల నిర్మాణం:

అధికారంలోకి రాగానే గుంతల ఏర్పడ్డ రోడ్లపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి పెట్టింది. యుద్ధ ప్రరాతిపధికన సమీక్షలు నిర్వహించి నివేదికలు తెప్పించి తక్షణం చేయాల్సిన పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. జూలైలో రహదారులపై నిర్వహించిన మొదటి సమావేశంలోనే రాష్ట్ర వ్యాప్త రోడ్ల మరమ్మతులకు సీఎం చంద్రబాబు నిధులు కేటాయించారు. సంక్రాంతి కల్లా గుంతల లేని రోడ్లు నిర్మించడమే లక్ష్యంగా "గుంతల రహిత రోడ్లు" అనే కొత్త కార్యక్రమానికి నవంబర్ లో శ్రీకారం చుట్టారు. నవంబర్ లో అనకాపల్లి జిల్లా వెన్నెలపాలెంలో రహదారుల గుంతలను సీఎం చంద్రబాబు పూడ్చి శ్రీకారం చుట్టారు. రూ.1061 కోట్లు ఖర్చు చేసి 22,058 కి.మీ. రహదారులను బాగు చేశారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రూ.350 కోట్ల బిల్లులను కాంట్రాక్టర్లకు తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రహదారి పనులకు నిధులు ఇవ్వాలంటూ అసెంబ్లీలో సభ్యులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే 225 పనులకు రూ.600 కోట్లను ఆర్ అండ్ బీ నిధులు విడుదల చేసింది. అలాగే పిఠాపురంలో ఆర్ఓబీ పనులకు రూ.59.70 కోట్లు కేటాయించారు.

## జగన్ నిర్లక్ష్యానికి.... రూ.20 వేల కోట్ల భారం:

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హాయంలో రహదారుల్లో ప్రయాణం అంటేనే నరకంగా మారింది. సరైన రహదారులు లేక గుంతల్లో ప్రయాణాలు సాగిస్తూ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారు కోకొల్లలు ఉన్నారు. రహదారుల అభివృద్ధి పేరుతో కొండలు, గుట్టలు తవ్వుకొని వైసీపీ నేతలు సొమ్ము చేసుకున్నారు. జాతీయ రహదారులను మొదలు కొని పంచాయతీ రహదారుల వరకు కనీసం కంకర వేయించలేక ఐదేళ్లు జగన్ ప్రభుత్వం కాలాయాపన చేసింది. ఏ రహదారిలో వెళ్తే ఏ ప్రమాదం వస్తుందో అని భయం భయంగా ప్రజలు ప్రయాణం సాగించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్ల మరమ్మతులపై రూ.20,000 కోట్ల అదనపు భారం పడింది. 15 వేల కి.మీ. మేర రహదారులు మరమ్మతులకు పనికిరాకుండా పోయాయి. 30,000 కి.మీ. రహదారులను నిర్లక్ష్యం చేశారు.

## రహదారుల రూపురేఖలు మార్చిన చందన్న:


రాష్ట్రంలో మొత్తం 53 వేల కిలోమీటర్ల రోడ్లు ఉండగా... వాటిలో 8 వేల కిలోమీటర్లు జాతీయ రహదారులు ఉన్నాయి. 12,450 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉండగా... జిల్లా రహదారులు చిన్నరోడ్లు కలిపి మరో 32,750 కిలోమీటర్లు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 30,274 కిలోమీటర్ల మేర రహదారులకు మరమ్మతులు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 2029-30 ఐదేళ్లలో 40,178 కి.మీ రోడ్లకు రూ.43,173 కోట్ల వ్యయమవుతుందని ఇంజినీర్లు అంచనాలు రూపొందించారు. వచ్చే ఐదేళ్లు 21,743 రోడ్ల పునరుద్ధరణకు రూ.12,805 కోట్లు అంచనా వేశారు. ఉమ్మడి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 9,375 కి.మీ రోడ్లకు రూ.8,196 కోట్లు ఖర్చు చేయనున్నారు. 2,640 చోట్ల శిథిలమైన వంతెనలకు, కల్వర్టులకు రూ.5,460 కోట్లతో పనులు చేపట్టనున్నారు. జిల్లా రహదారుల్లో మట్టితో ఉన్నవాటిని తారు రోడ్డుగా, గ్రామాల పరిధిలో ఉండే తారు రోడ్లను సిమెంట్ రోడ్లుగా 958 కి.మీకు రూ.1,209 కోట్లు కేటాయించారు. అసలు రోడ్లు లేని చోట్ల కొత్తగా రహదారుల నిర్మాణానికి రూ.823 కోట్లు ఖర్చు చేయనున్నారు. ప్రమాదకర మలుపులు సరిచేయడం, స్పీడ్ బ్రేకర్ల, హెచ్చరికల బోర్డుల ఏర్పాటు, భద్రత పనులకు రూ.635 కోట్లు అంచనా వేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే 8 వేల కి.మీల రోడ్లను విస్తరించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రాష్ట్ర రహదారులు 2,500 కి.మీలు, జిల్లా రహదారులు 5,500 కి.మీలు వీటి విస్తరణకు రూ.14,045 కోట్లతో పనులు చేపట్టనుంది.

## 14 జాతీయ రహదారులు... రూ.4,744 కోట్లు:

చంద్రబాబు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ఢిల్లీ చుట్టూ తిరగకుండానే పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులకు కేంద్రం సహకారం అందిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్రంలో 14 జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం రూ.4, 744 కోట్ల రూపాయలు ఆమోదం తెలిపింది. అలాగే రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి ఎన్డీబీ ప్రాజెక్టులో రాష్ట్ర వాటా రూ.100 కోట్లకు అదనంగా మరో రూ.113.4 కోట్లు మొత్తం రూ.213.4 కోట్లు విడుదల చేశారు. రోడ్ల మరమ్మతులకు రూ.290.4 కోట్లు మంజూరు చేశారు. అమరావతి నుంచి హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవేకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర ంశాఖ ఆదేశించింది. చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఫలితంగానే అనేక ప్రాజెక్టులకు కేంద్రం ఓకే చేసింది. అమరావతి - అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి వీలైనంత త్వరగా డీపీఆర్‌లు రూపొందించాలని, అనుమతులు ఇవ్వాలని ఏపీ కోరింది. అలాగే అమరావతి రింగ్ రోడ్డును ముందుగా అనుకున్న విధంగా 6 లైన్లలో 70 మీటర్ల వెడల్పుతో నిర్మించాలనే ప్రతిపాదనకు అలైన్‌మెంట్ పూర్తయింది. అలాగే పీపీపీ మోడల్ లో 175 రోడ్లు 5,130 కి.మీ. పూర్తి చేసేందుకు చర్యలు. జగన్ హయాంలో ఆపేసిన అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే, అమరావతి రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ. రహదారుల నిర్మాణంలో నాణ్యత కోసం డ్యానిష్ ఫైబర్ వంటి కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. ఇలా మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తూ రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కొత్త బాటలు వేస్తోంది.

**- పాసం సునీల్ కుమార్, ఎమ్మెల్యే**





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి గణనీయమైనది. ఐటీ, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించిన ఆయన, క్రీడల ప్రోత్సాహానికి కూడా తగిన ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణా కేంద్రాల ఏర్పాటు అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్ల నిర్వహణ వంటి చర్యల ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచారు. స్వర్ణాంధ్ర2047 విజన్ కు అనుగుణంగా తీసుకున్న ఈ కార్యక్రమాలు రాష్ట్ర క్రీడా రంగానికి బలమైన పునాదులు వేశారు.



# స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర.. క్రీడాంధ్ర!

## నూతన స్పోర్ట్స్ పాలసీతో రాష్ట్రానికి కొత్త జవసత్వాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో క్రీడల అభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి గణనీయమైనది. ఐటీ, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించిన ఆయన, క్రీడల ప్రోత్సాహానికి కూడా తగిన ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణా కేంద్రాల ఏర్పాటు అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్ల నిర్వహణ వంటి చర్యల ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచారు. స్వర్ణాంధ్ర2047 విజన్ కు అనుగుణంగా తీసుకున్న ఈ కార్యక్రమాలు రాష్ట్ర క్రీడా రంగానికి బలమైన పునాదులు వేశారు. అత్యుత్తమ ప్రతిభ గత క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో 3శాతం రిజర్వేషన్ అమలు చేసి డీఎస్సీ ఉద్యోగాలల్లో ప్రత్యేకంగా 421పోస్టుల కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శకతకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ వేదికగా అంతర్జాతీయ, జాతీయ ఆటలు, కార్పొరేట్ లీగ్స్, యోగా పోటీలు వాకథాన్, మారథాన్ పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చింది.


ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌కు హైదరాబాద్‌లో ఐదెకరాల స్థలాన్ని కేటాయించి, గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ స్థాపనకు సహకారం అందించారు. ఈ అకాడమీ నేడు పీవీ సింధు, సైనా నెహ్వాల్ వంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులను తయారుచేస్తూ దేశానికి గర్వకారణంగా నిలిచింది. టీడీపీ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 32వ జాతీయ క్రీడలు (2002) మరియు మొదటి ఆఫ్రో–ఆసియన్ గేమ్స్ (2003) విజయవంతంగా నిర్వహించడం జరిగింది. నారా చంద్రబాబు నాయుడు క్రీడా అభివృద్ధికి చేసిన కృషి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా సంస్కృతిని బలోపేతం చేసింది. 2014–19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం క్రీడారంగానికి రూ.1,139 కోట్లు ఖర్చు చేసి క్రీడా రంగాన్ని ప్రోత్సహించారు...వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో కేవలం రూ.814 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. శాప్ లోని శాశ్వత ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు 60నుంచి 62ఏళ్లకు పెంచి ప్రతిభను యువతకు అందించేలా చర్యలు తీసుకున్నారు.

గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. పేద క్రీడాకారులకు ఉచితంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్టేడియాలను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చి, క్రీడలను అందని ద్రాక్షగా మార్చారు. ఈ వైఫల్యాలకు కారణమైన జగన్ రెడ్డి ఎన్నికల సమయంలో యువతను ప్రక్కదారి పట్టించేందుకు, తన పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం ద్వారా అడుదాం అవినీతికి శ్రీకారం చుట్టారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో క్రీడలు నిర్వహించి రూ.120 కోట్లు దోచుకున్నారు. గత ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) అవినీతి కేంద్రంగా మారింది. క్రీడా సంఘాలకు గ్రాంట్లు, ఒలింపిక్స్ అసోసియేషన్‌కు బకాయిలు చెల్లించకుండా క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేశారు. శిక్షణ కోసం వచ్చే క్రీడాకారుల నుంచి రూ.50 నుంచి రూ.1,000 వరకు ఫీజులు వసూలు చేయడంతో, పేద క్రీడాకారులు స్టేడియాలకు రావడం మానేశారు. దీంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగం అట్టడుగు స్థాయికి దిగజారింది. టీడీపీ పాలనలో గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మండల, నియోజకవర్గ కేంద్రాల్లో రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు కేటాయించి క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ, జగన్ రెడ్డి ఈ కేంద్రాలను నిర్వీర్యం చేశారు.

రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. రాష్ట్రాన్ని అంతర్జాతీయ క్రీడా వేదికగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంగళగిరిలో 24 ఎకరాల్లో 34,000 సీటింగ్ సామర్థంతో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణం. 2027లో జాతీయ క్రీడలతోపాటు, ఖేలో ఇండియా, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేసింది. చంద్రబాబు నాయుడు క్రీడా రంగంలో చేసిన సంస్కరణలు రాష్ట్రంలో క్రీడాకారులకు బంగారు భవిష్యత్తును నిర్మించే దిశగా ఒక మైలురాయిగా నిలుస్తాయి.

**- అనిమిని రవినాయుడు, చైర్మన్, శాప్**






రాష్ట్ర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో స్థిరమైన పురోగతికి శాంతి భద్రతలు అత్యంత కీలకం. రోడ్లు, భవనాలు, పరిశ్రమల విస్తరణ మాత్రమే అభివృద్ధికి సరిపోదు. వ్యాపారులకు, పరిశ్రమలకు, పర్యాటకరంగానికి నమ్మకమైన, సురక్షిత వాణిజ్య వాతావరణం అవసరం. ఈ నమ్మకాన్ని బలోపేతం చేసేది బలమైన శాంతి భద్రతా వ్యవస్థే. కూటమి ప్రభుత్వం ఈ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తోంది. సురక్షిత వాతావరణంలోనే పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటకం వికసిస్తాయని టీడీపీ నమ్ముతుంది. ఈ దృష్టితోనే చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని శాంతియుత, భద్రమైన సమాజంగా మార్చే దిశగా నిరంతరం కృషి చేస్తోంది.



# శాంతిస్థాపనే.. సంకల్పం

## - వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం



రాష్ట్ర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో స్థిరమైన పురోగతికి శాంతి భద్రతలు అత్యంత కీలకం. రోడ్లు, భవనాలు, పరిశ్రమల విస్తరణ మాత్రమే అభివృద్ధికి సరిపోదు. వ్యాపారులకు, పరిశ్రమలకు, పర్యాటకరంగానికి నమ్మకమైన, సురక్షిత వాణిజ్య వాతావరణం అవసరం. ఈ నమ్మకాన్ని బలోపేతం చేసేది బలమైన శాంతి భద్రతా వ్యవస్థే. కూటమి ప్రభుత్వం ఈ సూత్రాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తోంది. సురక్షిత వాతావరణంలోనే పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటకం వికసిస్తాయని టీడీపీ నమ్ముతుంది. ఈ దృష్టితోనే చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని శాంతియుత, భద్రమైన సమాజంగా మార్చే దిశగా నిరంతరం కృషి చేస్తోంది.

అధికారంలోకి వచ్చిన వెంటనే నేరాల మూలాలైన గంజాయి, మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు చేపట్టింది. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరిత న్యాయం అందే వ్యవస్థను బలోపేతం చేసింది. గత ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిపై దాడులు, సోషల్ మీడియాలో మహిళల వ్యక్తిత్వ హననం చేసే నీచమైన పోస్టులు సాధారణమయ్యాయి. ఇటువంటి వికృత చర్యలపై ఉక్కుపాదం మోపి, సోషల్ మీడియా ప్రళనకు కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ సంకల్పం ఫలితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగాయి. పరిశ్రమలు, వ్యాపారవేత్తలు నమ్మకంతో ముందుకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతోంది. కూటమి ప్రభుత్వం రాష్ట్ర భద్రతను ప్రధాన సంకల్పంగా చేసుకుని, ప్రజల స్వేచ్ఛను, హక్కులను రక్షిస్తూ ఆత్మవిశ్వాసంతో కూడిన అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తోంది.

### నేరాల తగ్గుదల

మెరుగైన రిపోర్టింగ్, క్రియాశీల నమోదు, ఆధునిక సాంకేతికత, ప్రజా సహకారంతో 2025లో మొత్తం ఐపీసీ/బీఎన్ఎస్ నేరాలు 6.17 శాతం తగ్గాయి. గతేడాదితో పోలిస్తే హత్యలు, అత్యాచారాలు, దాడులు, మహిళలపై నేరాలు వంటివి తగ్గుముఖం పట్టాయి.

### నేరాలలో గణనీయ తగ్గుదల

అల్లర్లు: -53.88
ఎస్సీ, ఎస్టీలపై నేరాలు: -24.32
మహిళలపై నేరాలు: -3.82
పోస్కో కేసులు: -11.4
ఎన్డీపీఎస్ కేసులు: -7.9

ఆస్తి నేరాల గుర్తింపు రేటు 56, రికవరీ రేటు 55కి చేరుకుంది -జాతీయ సగటు 33.8 కంటే చాలా ఎక్కువ.

మహిళలపై నేరాలు, పోస్కో కేసులలో 126 జీవిత ఖైదు శిక్షలతో సహా మొత్తం 510 శిక్షలు ఖరారు చేయబడ్డాయి.

### మహిళల భద్రత

మహిళల జోలికి వస్తే తాట తీయటమే అనే సంకల్పంతో ప్రత్యేక చట్టాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, త్వరిత విచారణలు అమలుచేస్తోంది.సోషల్ మీడియాలో మహిళలను కించపరిచే పోస్టులపై కఠిన చర్యలు, విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది.

- ఆపరేషన్ ట్రేస్ కింద నాలుగు నెలల్లో 1,262 తప్పిపోయిన బాలికలు, 2,648 మహిళలను గుర్తించారు.
- 14,625 సంస్థలలో 12.95 లక్షల మంది బాలికలు, మహిళలకు ఆత్మరక్షణ శిక్షణ.

### మత్తురహిత రాష్ట్ర నిర్మాణం

విద్యార్థులు, యువతను మాదక ద్రవ్యాలనుంచి రక్షించేందుకు 'ఈగల్' కార్యక్రమం ప్రారంభించింది. అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు, విద్యాసంస్థల వద్ద రహస్య నిఘా చేపట్టింది.

- 99,836 కిలోల గంజాయిని ధ్వంసం చేశారు.
- 9,478 మంది నిందితుల అరెస్టు.
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు పూర్తి నిర్మూలన.
- ఆధునిక సాంకేతికతతో నిఘా వ్యవస్థ
- డిజిటల్ టెక్నాలజీ, సీసీటీవీ, ఫేషియల్ రికగ్నిషన్, డ్రోన్‌లతో నేర నివారణ వ్యవస్థ సమర్థవంతంగా మారింది.
- 1.4 లక్షల సీసీటీవీల ఏర్పాటు -2,514 కేసుల గుర్తింపు.
- 347 డ్రోన్‌ల మోహరింపు. -6,993 కేసుల వైమానిక నిఘా.

### ఫ్రెండ్లీ పోలిసింగ్ సంక్షేమం

పోలీసు శాఖను రాజకీయ జోక్యాలనుంచి విముక్తి చేసి, నిష్పక్షపాత విధానాలు అమలు చేస్తోంది.


- పోలీసు సంక్షేమానికి రూ.815 కోట్లు ఖర్చు.
- స్టేట్ ఇంటెలిజెన్స్ సిబ్బందికి 30 ప్రోత్సాహకాల పొడిగింపు.
- 6,015 కానిస్టేబుళ్ల నియామకం
- స్టైఫండ్ రూ. 12,000/-కి పెంచారు.
- ఏపీఎస్పీఎఫ్ ద్వారా రూ.231.38 కోట్ల ఆదాయం.
- రాష్ట్ర విభజన తర్వాత మొదటిసారిగా రైజింగ్ డే, వార్షిక క్రీడలు.

### నేర నియంత్రణకు కూటమి తీసుకున్న చర్యలు

- మహిళలను శారీరకంగా హింసించే నిందితులపై సెక్సువల్ ఆఫెండర్ షీట్స్ ఓపన్ చేయడం
- సీసీటీవీ మరియు డ్రోన్ పహారా ద్వారా నేర నిరోధక చర్యలు
- సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించడం వంటి వ్యూహాలు అమలు.
- 12.5లక్షల మంది బాలికలకు సెల్ఫ్-డిఫెన్స్ శిక్షణ
- 2,240 సెక్సువల్ ఆఫెండర్ షీట్స్ ఓపెన్ చేశారు. దీని వలన మహిళల ఆత్మహత్యాయత్నాలు 59 తగ్గాయి.
- పాఠశాలలు,కాలేజీలలో 17,576 "శక్తి వారియర్లు" ఏర్పాటు
- "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" అవగాహన కార్యక్రమాలు - 24,265 పాఠశాలల్లో నిర్వహణ
- ఇంటెలిజెన్స్ ఆధారిత పోలీసింగ్ వ్యవస్థ ఏర్పాటు, పర్యవేక్షణ
- జిల్లా స్పెషల్ బ్రాంచ్‌ల బలోపేతం
- ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా నేరాల నియంత్రణ
- బ్లాక్ స్పాట్స్ వద్ద సీసీటీవీలతో పర్యవేక్షణ
- ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల భద్రత, ప్రమాదాలపై రియల్ టైమ్ మానిటరింగ్
- అస్త్రమ్ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ అమలు
- ఫిర్యాదులపై తక్షణ స్పందన, వేగవంతమైన రిజిస్ట్రేషన్ ప్రాసెస్
- దర్యాప్తు, విచారణలను త్వరితగతిన పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టి
- గంజాయి సాగును పూర్తిగా నిరోధించి 'జీరో కల్టివేషన్' అమలు
- 'సేఫ్ క్యాంపస్ జోన్'- విద్యా సంస్థలలో మత్తు పదార్థాలు, పొగాకులేని పరిసరాల ఏర్పాటు
- 'ఈగిల్ ట్రైన్స్'- సరిహద్దు ప్రాంతాల మధ్య నడిచే రైళ్లలో తనిఖీలు, డ్రోన్లతో నిఘా
- 'గరుడ'- మెడికల్ షాపుల ద్వారా అక్రమంగా అమ్ముతున్న ఒపియాయిడ్ డ్రగ్స్‌పై కఠిన చర్యలు
- మత్తు పదార్థాల కేసులపై పిట్, ఎన్డీపీఎస్ చట్టాల ఉపయోగాన్ని సమర్థవంతంగా వినియోగించడం
- అనుమానిత డ్రగ్ నేరస్థులపై ఆర్థిక దర్యాప్తు చేపట్టడం
- 858 మత్తు ప్రభావిత ప్రాంతాలు (హాట్‌స్పాట్స్) గుర్తింపు, వాటిలో 85 చెక్‌పోస్టుల ఏర్పాటు
- 'ఈగల్ హెల్ప్‌లైన్ - 1972' ఏర్పాటు
- "డ్రగ్స్ ఒద్దు బ్రో" పేరిట రాష్ట్రవ్యాప్తంగా 18,400 అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
- మత్తు వ్యసనానికి చికిత్స అందించేందుకు 56 డీ-అడిక్షన్ సెంటర్ల ఏర్పాటు
- విద్యార్థుల్లో మత్తుపదార్థాలపై అవగాహన పెంచేందుకు 40,000 "ఈగల్ క్లబ్స్" స్థాపన
- విద్యార్థులకు చట్టపరమైన నిబంధనలపై బోధన, న్యాయ అవగాహనకల్పించేందుకు ప్రత్యేకతరగతులు
- ఇండియా జస్టిస్‌రిపోర్ట్-2025లో ఏపీరెండో స్థానం

మెరుగైన రిపోర్టింగ్, ఆధునిక సాంకేతికత, ః‌ఃజీరో టాలరెన్స్ః‌ః విధానంతో క్రిమినల్ జస్టిస్ డెలివరీలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండో స్థానంలో నిలిచింది. భద్రత, న్యాయం, విపత్తు నిర్వహణ రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. ఇది కేవలం సంఖ్యల విజయం కాదు - ప్రజల భద్రతను, నమ్మకాన్ని, భవిష్యత్తును రక్షించే దృఢమైన అడుగులు. శాంతి భద్రతలతో సురక్షిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కొనసాగుతోంది

- బండారు శ్రావణి, ఎమ్మెల్యే




*నీరు ఎంత ముఖ్యమో గుర్తించి బొట్టు బొట్టు ఒడిసిపట్టి రైతున్నకు అందించి బీడు భూముల్లో బంగారం పండేలా కృషి చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. సమయం చెప్పి మరి సాగునీరు అందించి రైతుల పంటలకు రక్షణగా నిలిచారు. వ్యవసాయానికి తన సాయంగా సాగునీటి ప్రాజెక్టులను వేగంగా నిర్మిస్తూ వ్యవసాయ రంగంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు అహర్నిషలు శ్రమిస్తున్నారు.*



# సాగునీటికి అగ్రతాంబులం!

నీరు ఎంత ముఖ్యమో గుర్తించి బొట్టు బొట్టు ఒడిసిపట్టి రైతున్నకు అందించి బీడు భూముల్లో బంగారం పండేలా కృషి చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. సమయం చెప్పి మరి సాగునీరు అందించి రైతుల పంటలకు రక్షణగా నిలిచారు. వ్యవసాయానికి తన సాయంగా సాగునీటి ప్రాజెక్టులను వేగంగా నిర్మిస్తూ వ్యవసాయ రంగంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపేందుకు అహర్నిషలు శ్రమిస్తున్నారు.

పోలవరం, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులను శరవేగంగా నిర్మించేందుకు చర్యలు తీసుకున్నా... కేంద్రంతో పోరాడి పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా సాధించినా, ముంపు మండలాలు ఏడు ఆంధ్రలో విలీనానికి కృషి చేసినా, పట్టిసీమను రికార్డ్ టైంలో పూర్తి చేసి కోట్లు విలువ చేసే పంటను కాపాడిన అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యం. విమర్శలు ఎన్ని వచ్చినా పట్టించుకోకుండా రైతు బాగుండాలి, రాష్ట్రం మరింత బాగుపడాలన్న ఆకాంక్షతో సాగునీటి రంగానికి అధ్యధిక నిధులు కేటాయించి ప్రాజెక్టుల పనులను ఈ 18 నెలల పాలనలో పరుగులు పెట్టించాడు. పోలవరం ప్రాజెక్టు పనులు 88 శాతం పూర్తి చేశారు. రూ.3870 కోట్లు ఖర్చు చేసి దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేశారు. 738 కి.మీ రాయలసీమలో కృష్ణా జలాలను పారించారు. వెలిగొండ ప్రాజెక్టును ఈ ఏడాదిలో పూర్తి చేసి ఆయకట్టు రైతుకు నీరు అందించేలా పనులు చేస్తున్నారు. ఆరు నెలల్లోనే సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి కమిటీలను పూర్తి చేశారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా అన్ని రిజర్వాయర్లు, డ్యామ్ లు, చెరువులను 90 శాతం నీటితో నింపారు. దాదాపు 920 టీఎంసీల నీరు నేటికి రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో నిల్వ ఉన్నాయంటే అది చంద్రబాబు గారి ముందుచూపుకు, విజనరీకి నిదర్శనం.

### సాగునీటి రంగం నిర్లక్ష్యం:

2019 - 24 మధ్య కాలంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా విస్మరించి, రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి జీవనాధారమైన ప్రాజెక్టులను సర్వ నాశనం చేసిన జగన్. దేశంలో ఎక్కడా లేని విధంగా సాగునీటి ప్రాజెక్టులు కొట్టుకుపోవడం, రిజర్వాయర్ల గేట్లు తెగిపోవడం, లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోవడం, డ్రెయిన్లు, కాలువల మరమ్మతులను నిధులు కూడా కేటాయించకపోవడం జగన్ రెడ్డి పాలనలో మనం చూశాం. పోలవరం పనులు 15 నెలలపాటు నిలిపివేశాడు. డయాఫ్రం వాల్ ధ్వంసం అయ్యేందుకు కారణమయ్యాడు. ఇసుక దోపిడీకి అన్నమయ్య డ్యామ్ భారీ వరదలకు ముంచేసింది. ఫలితంగా 42 మంది అమయాక ప్రజలను జగన్ రెడ్డి స్వార్థానికి బలికొన్నాడు. అలాగే రాష్ట్రంలోని ఎర్రకాలువ, గుండ్లకమ్మ, తుంగ్రభద్ర, పులిచింతల, ధవళేశ్వరం, శ్రీశైలం, ఏలేశ్వరం వంటి అనేక డ్యామ్‌ల గేట్లు తెగిపోయాయి. నిర్వహణకు, మరమ్మతులకు కనీసం గ్రీస్ పూసేందుకు కూడా జగన్ రెడ్డి నిధులు కేటాయించలేదు. జగన్ రెడ్డి నిర్లక్ష్యానికి లక్షల ఎకరాల పంట సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. సరైన సాగునీటి పారుదల లేక వందలాది మంది రైతు కూలీల ఉపాధికి గండికొట్టాడు. సాగునీటి సంఘాలను రద్దు చేయడంతో సాగునీటి రంగ నిర్వహణ, కాలువల మరమ్మతులు వంటి పనులు ఐదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురయ్యాయి.

### 18 నెలల్లోనే ప్రాజెక్టులకు ప్రాణం పోసిన చంద్రన్న

కూటమి ప్రభుత్వంలో సాగునీటి రంగం పురోగమిస్తోంది. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పోలవరం పనులు ప్రారంభమయ్యి 88 శాతం పనులు పూర్తయ్యాయి. 2027 డిసెంబర్ కు పూర్తవ్వబోతోంది. నిర్వాసితులకు ఇప్పటికే రూ.1900 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. మొదటి దశ ఆర్ అండ్ ఆర్ 2026 డిసెంబర్ నాటికి పూర్తవ్వబోతోంది. పోలవరం ఎడమ కాలువ పనులు 86 శాతం పూర్తయ్యాయి. నూతన డయాఫ్రం వాల్ నిర్మాణం ఫిబ్రవరి నాటికి పూర్తవుతుంది. రాయలసీమలో చెరువులు, రిజర్వాయర్లు జలకలతో కలకల లాడుతున్నాయి. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టు పనుల్లో వేగం పుంజుకున్నాయి. వెలిగొండ ప్రాజెక్ట్ పనులకు టెండర్లు పిలిచి పనులు అప్పగించాం. చిన్న చిన్న సాగునీటి కాలువలను మొదలుకొని భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతులకు కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. సమస్యల నుంచి తప్పించుకోవడం కాదు, సమస్యలను పరిష్కరించడం ఎలా అన్నదాన్ని చేసి చూపించాడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబుబ నాయుడు గారు. దాదాపు రానున్న మూడున్నరేళ్లలో రూ.70 వేల కోట్లు సాగునీటి రంగానికి ఖర్చు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించే సంకల్పంతో పనిచేస్తున్నారు.


### కరువును తరిమేలా గోదావరి నల్లమలసాగర్‌కు రూపకల్పన:

గోదావరి నది నుంచి ఏటా వృథాగా పోతున్న 3 వేల టీఎంసీ వరద జలాల్లో నుంచి 200 టీఎంసీలను ఎత్తిపోసి నల్లమల సాగర్ కు తరలించే బృహత్తర ప్రణాళికను సీఎం చంద్రబాబు గారు రచించారు. దాదాపు రూ.58 వేల కోట్లు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. అటు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు చెక్ పెట్టడంతో పాటు... నల్లమల సాగర్ కు గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతంది. అటు రాయలసీమకు కృష్ణా నీటిని మళ్లించి రాష్ట్రం మొత్తం పచ్చని పంటలతో కళకళలాడేలా జలకళను తీసుకువచ్చేందుకు అపర భగీరథుడిలా మన చంద్రన్న శ్రమిస్తున్నారు.

18 నెలల పాలనలో హంద్రీనీవా పూర్తి చేసి కరువు సీమలోని నాలుగు జిల్లాల గుండా కృష్ణా జలాలను పారించారు. పోలవరం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటూ ఉత్తరాంధ్ర ప్రాజెక్టుకు శరవేగంగా నిధులు మంజూరు చేస్తున్నారు. అన్ని జిల్లాల రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు తొలగించడంతో పాటు తాగునీటి ఇక్కట్లకు చెక్ పెట్టేలా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అవిశ్రాంత కృషి చేస్తోంది.

**- ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్యే**





ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై అభివృద్ధి అనే పదానికి నిఘంటువులా మారిన పేరు నారా చంద్రబాబు నాయుడు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ సృష్టికర్తగా, ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా ఆయనకు ఉన్న గుర్తింపు సామాన్యమైనది కాదు. ఇప్పుడు అదే దార్శనికతతో, అదే పట్టుదలతో ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. గత ఐదేళ్ల అంధకారం నుంచి ఈ ప్రాంతాన్ని బయటపడేసి, అభివృద్ధి వైపు పరుగులు పెట్టించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగిస్తున్న ప్రస్థానం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ః:విజయవాడ నుంచి విశాఖ వరకుః: కేవలం భౌగోళిక దూరం మాత్రమే కాదు, అది ఇప్పుడు ఒక పారిశ్రామిక రహదారిగా మారుతోంది.

## ఏడాదిలో ఏపీ వెలుగు

చైతన్య రథం 15

# స్వర్ణయుగం దిశగా ఉత్తరాంధ్ర!

ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై అభివృద్ధి అనే పదానికి నిఘంటువులా మారిన పేరు నారా చంద్రబాబు నాయుడు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ సృష్టికర్తగా, ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా ఆయనకు ఉన్న గుర్తింపు సామాన్యమైనది కాదు. ఇప్పుడు అదే దార్శనికతతో, అదే పట్టుదలతో ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. గత ఐదేళ్ల అంధకారం నుంచి ఈ ప్రాంతాన్ని బయటపడేసి, అభివృద్ధి వైపు పరుగులు పెట్టించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సాగిస్తున్న ప్రస్థానం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ః:విజయవాడ నుంచి విశాఖ వరకుః: కేవలం భౌగోళిక దూరం మాత్రమే కాదు, అది ఇప్పుడు ఒక పారిశ్రామిక రహదారిగా మారుతోంది.

### అస్తవ్యస్త పాలననుంచి అభివృద్ధి విప్లవం వరకు..

గత ఐదేళ్ల వైసీపీ హయాంలో ఉత్తరాంధ్ర ఎదుర్కొన్న నష్టాలు చరిత్రలో ఎన్నడూ లేనివి. ః:మూడు రాజధానులుః: అనే అశాక్ష్మయమైన, మోసపూరిత నినాదంతో విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌ను జగన్‌రెడ్డి పూర్తిగా దెబ్బతీశారు. అభివృద్ధిని స్తంభింపజేసి, కేవలం రుషికొండపై రూ. 500 కోట్లతో వ్యక్తిగత భోగవిలాసాల కోసం ప్యాలెస్‌లు కట్టుకోవడానికే ప్రాధాన్యతనిచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ భూముల్లో వైసీపీ నేతలు రియల్ ఎస్టేట్ దందాలు నడపడం, విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను కొల్లగొట్టేందుకు కుట్రలు చేయడం వంటి ఘటనలతో ఉత్తరాంధ్ర ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఒక్క ఐటీ కంపెనీ కూడా రాకపోగా, ఉన్న సంస్థలు పారిపోయిన దుస్థితి నుంచి నేడు ఈ ప్రాంతం స్వర్ణయుగం దిశగా ప్రయాణిస్తోంది.

### విశాఖ.. భవిష్యత్ ఫైనాన్షియల్ క్యాపిటల్

చంద్రబాబు నాయుడు పగ్గాలు చేపట్టిన కేవలం 15 నెలల్లోనే ఉత్తరాంధ్ర ముఖచిత్రం మారిపోయింది. విశాఖపట్నాన్ని కేవలం ఒక నగరంగా కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ ఇప్పుడు అమలవుతోంది. ఐటీ దిగ్గజాలైన గూగుల్, అమెజాన్, టీసీఎస్ వంటి సంస్థలు విశాఖ వైపు క్యూ కడుతున్నాయి. కేవలం టీసీఎస్ సంస్థే రూ.1,370 కోట్ల పెట్టుబడితో 12,000 మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తుండటం ఒక శుభపరిణామం. ఇక గూగుల్ సంస్థ దక్షిణాసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్‌ను రూ. 87,500 కోట్లతో విశాఖలో ఏర్పాటు చేస్తుండటం విశాఖను ః:సిటీ ఆఫ్ డెస్టినీః: నుంచి ః:ఏఐ అండ్ డిజిటల్ సిటీః:గా మార్చబోతోంది. ఈ పెట్టుబడులు కేవలం అంకెలు కావు, ఇవి లక్షలాది మంది ఉత్తరాంధ్ర యువత ఉపాధి కలల సాకారం.

### పారిశ్రామిక కారిడార్‌గా ఉత్తరాంధ్ర జిల్లాలు

విశాఖతో పాటు అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు కూడా పారిశ్రామిక వేగాన్ని అందుకున్నాయి. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ రూ. 1.35 లక్షల కోట్లతో ఉక్కు పరిశ్రమను, ఎన్టీపీసీ రూ. 2 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం అంతర్జాతీయ స్థాయి ఇండస్ట్రియల్ హబ్‌గా మారుతోంది. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పనులు యుద్ధ ప్రాతిపదికన 80 శాతం పూర్తి కావడమే చంద్రబాబు గారి పనితీరుకు నిదర్శనం. గతంలో వైసీపీ ప్రభుత్వం తగ్గించిన 500 ఎకరాలను తిరిగి అభివృద్ధిలోకి తెచ్చి, ఈ ప్రాంతాన్ని పర్యాటక, రవాణా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు.

### సామాజిక మౌలిక వసతులు మరియు రైతుల సంక్షేమం

కేవలం పరిశ్రమలే కాకుండా, సామాన్య ప్రజల అవసరాలైన విద్య, వైద్యం, సాగునీరుపై కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. శ్రీకాకుళంలో ఐఐటి, విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉత్తరాంధ్ర విద్యార్థులకు వరంలా మారాయి. కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ కేంద్రాలు, కిడ్నీ ఆస్పత్రులు నిర్మించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకున్నారు. సాగునీటి రంగంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి రూ.980 కోట్లు, వంశధార-బాహుదా అనుసంధానం వంటి ప్రాజెక్టులు రైతన్నకు భరోసానిస్తున్నాయి. అరకు కాఫీ సాగును రెండు లక్షల ఎకరాలకు విస్తరించడం ద్వారా గిరిజన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు.

### కేంద్ర సహకారం - డబుల్ ఇంజిన్ అభివృద్ధి


ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కూడా చంద్రబాబు గారి విజన్‌కు అండగా నిలుస్తోంది. విశాఖ రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమి కేటాయింపు, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు రూ. 11,440 కోట్ల భారీ ప్యాకేజీ సాధించడం కూటమి ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం. సంతబొమ్మాళి నుంచి భీమిలి వరకు 200 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ కోస్టల్ కారిడార్ ఉత్తరాంధ్ర పర్యాటక రూపురేఖలను మార్చబోతోంది.

### దార్శనికతే దిశానిర్దేశం!

లోకేష్ ఆధునిక ఐటీ పాలసీ, చంద్రబాబు అనుభవం, పవన్ కళ్యాణ్ నిబద్ధత వెరసి ఉత్తరాంధ్ర ఇప్పుడు సరికొత్త పునరుజ్జీవనాన్ని పొందుతోంది. 'నాయకుడు దిశ చూపుతాడు, ప్రజలే మార్పు తెస్తారు' అన్న మాటకు చంద్రబాబు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. నాడు సైబరాబాద్‌తో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఆయన, నేడు విశాఖను టెక్ క్యాపిటల్‌గా మార్చి ఉత్తరాంధ్రలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరిస్తున్నారు. నిన్నటి నిర్వేదం పోయింది.. నేటి అభివృద్ధి కనిపిస్తోంది.. రేపటి స్వర్ణయుగం సాక్షాత్కరిస్తోంది.

- ప్రణవ్ గోపాల్, వీఎంఆర్డీఏ చైర్మన్







**ఆర్థిక స్వావలంబన లేని సమాజం ఎప్పటికీ అభివృద్ధి పథంలో ముందుకు సాగదన్న అవగాహనతో కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించింది. మహిళలే కుటుంబానికి, సమాజానికి పునాదని గుర్తించిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సంక్షేమం మాటలకే పరిమితం కాకుండా జీవన మార్పు దిశగా సాగుతోంది. 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక స్థితి, భద్రత, గౌరవం -మూడు అంశాల్లోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇది ప్రణాళికాబద్ధమైన పాలనకు నిదర్శనం.**

# మహిళా పక్షపాతి.. కూటమి!


ఆర్థిక స్వావలంబన లేని సమాజం ఎప్పటికీ అభివృద్ధి పథంలో ముందుకు సాగదన్న అవగాహనతో కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించింది. మహిళలే కుటుంబానికి, సమాజానికి పునాదని గుర్తించిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మహిళా సంక్షేమం మాటలకే పరిమితం కాకుండా జీవన మార్పు దిశగా సాగుతోంది. 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక స్థితి, భద్రత, గౌరవం -మూడు అంశాల్లోనూ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇది ప్రణాళికాబద్ధమైన పాలనకు నిదర్శనం.


## డ్వాక్రాలకు పునరుజ్జీవనం - ఆర్థిక సాధికారతకు పునాది

గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా సంఘాలే కీలక ఆధారం. ఈ వాస్తవాన్ని గుర్తించిన కూటమి ప్రభుత్వం, నిర్వీర్యమైపోయిన డ్వాక్రాలను మళ్లీ బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టింది. సున్నా వడ్డీ రుణాల పరిమితిని రూ.5 లక్షలకు పెంచి మహిళలకు పెట్టుబడి అవకాశాలు విస్తరించింది. ఇందుకోసం 2024-25 బడ్జెట్‌లో రూ.1,250 కోట్ల భారీ కేటాయింపులు చేసి, పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య అభివృద్ధికి మార్గం వేసింది.

## ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రత్యేక ఆర్థిక భరోసా

సామాజికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించింది. డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఒక్కో సభ్యురాలికి రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తోంది. భవిష్యత్తులో ఈ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే దిశగా ప్రణాళికలు సిద్ధం కావడం మహిళల వ్యాపార విస్తరణకు బలమిచ్చే అంశం.

## మహిళా పారిశ్రామికవేత్తల తయారీకి పెరిగిన పెట్టుబడి రాయితీ

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలను వ్యాపార రంగంలో నిలబెట్టే లక్ష్యంతో పెట్టుబడి రాయితీని 35 శాతం నుంచి 45 శాతానికి పెంచడం చారిత్రాత్మక నిర్ణయం. మహిళలు కేవలం స్వయం ఉపాధితోనే కాకుండా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న దృష్టితో ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు.

## మహిళల భద్రతకు కఠిన చర్యలు

మహిళల భద్రతను కేవలం నినాదంగా కాకుండా, కార్యాచరణలో చూపించింది కూటమి ప్రభుత్వం. మహిళలపై నేరాలు తగ్గడం, హత్యలు, వరకట్న మరణాల సంఖ్యలో తగ్గుదల కనిపించడం ప్రభుత్వ చర్యలకు నిదర్శనం. పోక్సో చట్టం కింద నిందితులపై కఠిన చర్యలు తీసుకుని బాలికల భద్రతకు భరోసా కల్పించింది.

## స్వీయరక్షణ శిక్షణతో ఆత్మవిశ్వాసం

బాలికలు, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచే దిశగా స్వీయరక్షణ శిక్షణకు పెద్దపీట వేసింది. వేలాది పాఠశాలలు, కళాశాలల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, "శక్తి వారియర్స్"గా వేలాది బాలికలను తయారు చేసింది. ఇది భయంలేని సమాజ నిర్మాణానికి కీలక అడుగు. ప్రతి నియోజకవర్గంలో జెండర్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధిత మహిళలకు కౌన్సిలింగ్, చట్టపరమైన సహాయం, తాత్కాలిక వసతి అందిస్తోంది. ఉద్యోగ ప్రదేశాల్లో CC TVల ఏర్పాటు మహిళలకు భద్రతా వాతావరణం కల్పిస్తోంది.

## అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు గౌరవం - గ్రాట్యుటీ అమలు

మహిళా సంక్షేమ వ్యవస్థలో కీలకంగా ఉన్న అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు కూటమి ప్రభుత్వం నిజమైన గౌరవం ఇచ్చింది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు కార్యరూపం దాల్చింది. అంగన్వాడీల గ్రాట్యుటీ కోసం బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయించి, మహిళా ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించింది.

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు కల్పించేందుకు నిధులు కేటాయించింది. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు అందేలా వ్యవస్థను సరిచేసి అంగన్వాడీలకు స్థిరత్వం కల్పించింది. 5+ స్మార్ట్‌ఫోన్లు అందించడం ద్వారా పనితీరు మెరుగై, హాజరు శాతం గణనీయంగా పెరిగింది.

## గ్రామీణ మహిళలకు వ్యాపార అవకాశాల విస్తరణ

గ్రామీణ మహిళలను ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థితి నుంచి, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. బ్యాంకు లింకేజీ రుణాలు, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సబ్సిడీలు, మార్కెటింగ్ సపోర్ట్ వంటి చర్యలతో మహిళలను వ్యాపార రంగాల్లో నిలబెడుతోంది. డైరీ, పౌల్ట్రీ, అగ్రో ప్రొడక్ట్స్, టెక్స్టైల్స్ వంటి రంగాల్లో మహిళలే యజమానులుగా ఎదుగుతున్నారు.

2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం బలమైన పునాది వేసింది. మహిళ అంటే కేవలం ఓటు కాదు, ఒక కుటుంబానికి ఆర్థిక బలం అన్న భావనను కార్యరూపంలో చూపించింది. ఈ మార్పు కొనసాగితే, మహిళా సాధికారతకు ఆంధ్రప్రదేశ్ దేశానికే మోడల్‌గా నిలవడం ఖాయం.


- కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ






ఏ దేశానికైనా యువతే ప్రధాన శక్తి వారిని సద్వినియోగం చేసుకోవడంలోనే ఆయా దేశాల, రాష్ట్రాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.. రాష్ట్ర యువత శక్తిని సద్వినియోగం చేసుకుని, సమర్థవంతమైన విధానాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పిస్తుంది. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో, కేవలం 18 నెలల్లోనే రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులతో 26 లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం యువతకు భరోసా కల్పిస్తోంది.



# బాబు రాకతో..
# జాబులే జాబులు!

## ఉద్యోగాల సృష్టికర్తగా యువతకు చంద్రన్న భరోసా

ఏ దేశానికైనా యువతే ప్రధాన శక్తి వారిని సద్వినియోగం చేసుకోవడంలోనే ఆయా దేశాల, రాష్ట్రాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.. రాష్ట్ర యువత శక్తిని సద్వినియోగం చేసుకుని, సమర్థవంతమైన విధానాల ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పిస్తుంది. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో, కేవలం 18 నెలల్లోనే రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులతో 26 లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం యువతకు భరోసా కల్పిస్తోంది. గత ఐదేళ్ల ప్రభుత్వం అనుసరించిన విధానాలతో యువతలో నైరాశ్యం ప్రబలింది. డిగ్రీ, బీటెక్, ఎంటెక్ చదివినప్పటీ అసమర్థ పాలన వల్ల సరైన ఉద్యోగావకాలు లేక యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. 2019 ఎన్నికలకు ముందు 2.30లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన జగన్ రెడ్డి జాబ్ లెస్ క్యాండర్ ప్రకటించి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధి లేక దాదాపు 4200 మంది నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్నారు. వైసీపీ పాలనలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. సమర్థవంతమైన విధానాలతో రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా సమగ్ర ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోంది.

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు అందించి రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. 20లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా కేవలం 18నెలల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగింది.. అలాగే రూ. 26లక్షల కోట్ల పెట్టుబడులతో 25లక్షల ఉద్యోగాలు కల్పన దిశగా ఒప్పందం చేసుకోవడం జరిగింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్లు పోస్టుకు భర్తీ చేయడం జరిగింది. పోలీస్ శాఖలో 6,100 కానిస్టేబుల్, 411 సబ్ ఇన్స్పెర్, ఉద్యోగాలు భర్తీచేయడం జరిగింది. స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149 మందికి ఉద్యోగాలు కల్పించాం. వర్క్ ఫ్రం హెం ద్వారా 5,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 3619 మంది కాంట్రాక్టు లెక్చరర్ల సేవలు పునరుద్ధరణ చేయడం జరిగింది. సమగ్ర శి సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. 700 కోయభారతి టీచర్ పోస్టులు భర్తీ చేయడంతోపాటు జూనియర్ కాలేజీల్లో 700 మంది సిబ్బంది సేవలు పునరుద్ధరణ చేయడం జరిగింది. యువతకు నైపుణ్య గణనలో సాంకేతిక సహకారం అందించేందుకు ఇన్ఫోసిస్ తో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీని ద్వారా 2లక్షల మందికి నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించడం జరుగుతోంది. జగన్ రెడ్డి తన అవినీతి, అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్ ని ప్రశ్నార్థకం చేస్తే చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు. యువత ఉపాధి కల్పన లక్ష్యమే కూటమి ప్రభుత్వం ధ్యేయం.

### కొత్త ఏడాదిలో .. కొత్త వెలుగులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రెవెన్యూ వ్యవస్థలో సరికొత్త అధ్యాయం మొదలైంది. గత ఐదేళ్ల అరాచక పాలనలో కబ్జాలు, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన రెవెన్యూ శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అత్యంత పారదర్శకంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రజల ఆస్తులకు శాపంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం నుంచి, సామాన్యుడికి పాలనను చేరువ చేసేందుకు కొత్తగా 28 జిల్లాలు, 81 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయడం వరకు ప్రతి అడుగులోనూ ఒక స్పష్టమైన విజన్ కనిపిస్తోంది. సరిహద్దుల సవరణలు, కొత్త డివిజన్ల ఏర్పాటుతో రెవెన్యూ వ్యవస్థలో మును పెన్నడూ లేని విధంగా జవాబుదారీతనం పెరిగింది. ముఖ్యంగా, ఆఫీసుల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా అధికారులే నేరుగా వచ్చి సమస్యలు పరిష్కరించే ‘రెవెన్యూ క్లినిక్’లతో రైతులకు తమ భూములపై మళ్లీ భరోసా పెరిగింది. పారదర్శకత, జవాబుదారీతనమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సామాన్యుడి భూమికి కవచంలా నిలుస్తోంది.

### కూటమి పాలనలో ఆస్తులకు రక్ష!

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన భూ దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా సాగిన ఈ అరాచక పాలనలో, వైసీపీ నేతలు కన్నేసిన భూమి ఏదైనా అది వారి పరం కావాల్సిందే అన్నట్టుగా గజదొంగల రాజ్యం నడిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 36.36 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై కన్నేసిన జగన్ రెడ్డి బ్యాచ్, ఏకంగా 13.59 లక్షల ఎకరాలను కబ్జాలకు, అక్రమాలకు గురిచేసింది. ఇందులో ఇనామ్, చుక్కల భూములను సైతం వదలకుండా దాదాపు 45 శాతం భూములను అన్యాక్రాంతం చేయడం జగన్ రెడ్డి అరాచకానికి పరాకాష్ట. తన సొంత పబ్లిసిటీ కోసం సర్వే రాళ్లపై బొమ్మలకు రూ. 700 కోట్లు, పాస్ పుస్తకాలపై ఫోటోల కోసం రూ. 13 కోట్లు ప్రజాధనాన్ని తగలేసి, ప్రజల ఆస్తులపై తన ముద్ర వేయాలని చూసిన జగన్ కుట్రలను ప్రజలు గమనించారు.

ఈ భూ దోపిడీని భరించలేకే ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు.. భూముల కబ్జాకు అస్త్రంగా మారిన ‘ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్’ను రద్దు చేసి, ప్రజల ఆస్తులకు చట్టబద్ధమైన రక్షణ కల్పించారు. నేడు కూటమి ప్రభుత్వంలో భూమిపై సామాన్యుడికి హక్కు, భద్రత లభిస్తుంటే.. అరాచక శక్తులకు మాత్రం పక్కలో బెరుకు మొదలైంది.


### ప్రజల ఆకాంక్షలకు పట్టాభిషేకం!

పరిపాలన అంటే కేవలం గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేయడం కాదు, ప్రజల మనోభావాలను గౌరవించడం అని కూటమి ప్రభుత్వం చేతల్లో నిరూపించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన ఒక రాజకీయ క్రీడలా సాగింది. అప్పట్లో ఉద్యోగుల పీఆర్సీ ఆందోళనలు, పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే జగన్ రెడ్డి హడావుడిగా, అశాస్త్రీయంగా జిల్లాలను విడగొట్టారు. కనీసం భౌగోళిక పరిస్థితులను కూడా పట్టించుకోకుండా చేసిన ఆ విభజన వల్ల ప్రాంతాల మధ్య విభేదాలు తలెత్తాయి. ముఖ్యంగా పోలవరం ముంపు మండలాలను గాలికొదిలేసి ఆ ప్రజలకు జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశారు. అభివృద్ధి పేరుతో ఆర్భాటపు ప్రకటనలు తప్ప, క్షేత్రస్థాయిలో ప్రజలకు జరిగిన మేలు సున్నా. జగన్ తీసుకున్న ఆ తొందరపాటు నిర్ణయాలు పరిపాలనను ప్రజలకు దూరం చేశాయి.

ఈ అస్తవ్యస్త వ్యవస్థను చక్కదిద్దుతూ, కొత్త ఏడాది కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు జిల్లాల సంఖ్యను 28కి పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే జగన్ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం రంపచోడవరం కేంద్రంగా ‘పోలవరం’ జిల్లాను ఏర్పాటు చేయడం

- (మిగతా వివరాలు 18లో)





ఆదివాసీలు మన సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలు. ప్రకృతితో ఐక్యమై జీవించే మన గిరిజనుల పల్లెలను బంగారు పల్లెలుగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుంది. వారి సంక్షేమం చూస్తూనే.. ప్రతీ పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నడుంబిగించింది. రాష్ట్రంలో డోలి మోతలు ఇకపై ఉండకూడదని గట్టిగా సంకల్పించింది. అడవి తల్లి బాట కార్యక్రమంతో ప్రతీ పల్లెకు రహదారులు వేసి ప్రజా రవాణాను దగ్గర చేసింది. గిరిజన ఉత్పత్తులను సులువుగా మార్కెట్ చేసుకొనేలా స్థానికంగా కాఫీ, జీడి, పల్ప్ యూనిట్‌లను నెలకొల్పింది. గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోంది.



# అడవి తల్లికి.. అందమైన బాట

**1,069 కి.మీ.మేర రహదార్లు, కల్వర్టుల నిర్మాణం - కూటమితోనే గిరిజన గ్రామాలకు ఉజ్వల భవిష్యత్**

ఆదివాసీలు మన సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకలు. ప్రకృతితో ఐక్యమై జీవించే మన గిరిజనుల పల్లెలను బంగారు పల్లెలుగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతుంది. వారి సంక్షేమం చూస్తూనే.. ప్రతీ పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నడుంబిగించింది. రాష్ట్రంలో డోలి మోతలు ఇకపై ఉండకూడదని గట్టిగా సంకల్పించింది. అడవి తల్లి బాట కార్యక్రమంతో ప్రతీ పల్లెకు రహదారులు వేసి ప్రజా రవాణాను దగ్గర చేసింది. గిరిజన ఉత్పత్తులను సులువుగా మార్కెట్ చేసుకొనేలా స్థానికంగా కాఫీ, జీడి, పల్ప్ యూనిట్‌లను నెలకొల్పింది. గిరిజనుల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తోంది.



### అడవి తల్లి బాటతో రోడ్లకు మహార్దశ :

స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడిచిన ఇంకా అనేక గిరిజన ప్రాంతాలు ప్రపంచానికి దూరంగా బతుకుతున్నాయి. రహదారుల సదుపాయాలు లేక రోగం వస్తే డోలే దిక్కు అన్నట్లు బతుకు సాగిస్తున్నారు. గిరిజనుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు.. అధికారంలోకి రాగానే అడవి తల్లి బాట కార్యక్రమంతో రోడ్లు వేయడానికి సిద్ధపడ్డారు. సుమారు రూ.1005 కోట్లతో 1069 కి.మీ. పొడవు రహదారులు వేశారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమంతో 625 గిరిజన గ్రామాల రోడ్లకు మోక్షం లభించింది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గిరిజన ప్రాంతాల్లో ఒకేసారి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం చాలా అభినందనీయం.

### పీఎం జన్మన్ కింద రూ. 358.82 కోట్లు మంజూరు:

ఏళ్లుగా కనీస మౌలిక వసతులు లేక కాలం వెళ్లదీస్తున్న గిరిజన గూడేంల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. కేంద్రం సహకారంతో రహదారులు, వంతెనల నిర్మాణాల కోసం పీఎం జన్మన్ పథకం కింద రూ.358.82 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో వివిధ జిల్లాల్లో 97 రోడ్లు, 33 వంతెనల పనులు చేపట్టనున్నారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో రహదారి సౌకర్యం లేని గ్రామాలను పీఎం జన్మన్ పథకానికి ఎంపిక చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సయుక్తంగా ఈ పనులు చేయనున్నారు.

### కేంద్రం గ్రాంట్ కింద రూ.154 కోట్లు విడుదల :

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రభుత్వం గ్రాంట్ రూపంలో మరో రూ.154 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో చిన్నచిన్న వాగుల దగ్గర బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పించనున్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చుతాయి. ఈ సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే రూ.98 కోట్లను రా(ష్టానికి ఇచ్చింది. ఈ నిధులతో గ్రామాల్లో బీటీ రోడ్లు అభివృద్ధి చేస్తారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో భవనాలు, ప్రహరి గోడల అలాగే ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగిస్తారు.

### కాఫీ, జీడిపప్పు, రబ్బరు యూనిట్లు మంజూరు :

గిరిజన ఉత్పత్తులను స్థానికంగానే మార్కెట్ చేసుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రాంతాల వారిగా అక్కడ ఎక్కువగా పండే పంటలను ఆధారంగా చేసుకుని ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పుతుంది. పాడేరులో రూ.10 కోట్లతో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లిలో రూ.5 కోట్లతో రబ్బరు యూనిట్ నెలకొల్పుతున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, గుమ్మ లక్ష్మీపురంలో రెండు జీడిపప్పు ప్రాసెసింగ్ కేంద్రాలు తీసుకొచ్చారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషితో అరకు కాఫీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు. సుమారు 2.5 లక్షల ఎకరాల్లో కాఫీ పంటను విస్తరించారు. వైసీపీ హయంలో గంజాయి వనాలుగా ఉన్న గిరిజన గ్రామాలు.. నేడు కూటమి ప్రభుత్వంలో కాఫీ వనాలుగా మారాయి.

### కేంద్ర నిధులను రాబట్టడంలో జగన్ విఫలం :

రాజ్యాంగంలోని ఆర్టికల్ 275 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం కొన్ని గ్రాంట్స్ విడుదల చేస్తోంది. దానికి రాష్ట్ర ప్రభుత్వాలు మరికొన్ని నిధులు సమకూర్చి గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాయి. గత వైసీపీ హయంలో ఈ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. కేంద్రం చేతిలో జగన్ కేవలం కీలు బొమ్మగా మారడంతో.. రా(ష్టానికి రావాల్సిన నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. కేంద్రం ఇచ్చిన మరికొన్ని గ్రాంట్స్ పక్కదారి పట్టించారు. కేవలం గిరిజనులను ఓట్ బ్యాంక్ గా చూసిన జగన్.. వారి మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు.

**- సియ్యారి దొన్నుదొర,**
**ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్**

---

## బాబు రాకతో..

# జాబులే జాబులు!

(17వ పేజీ తరువాయి)

చంద్రబాబు గారి దూరదృష్టికి నిదర్శనం. అలాగే ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న మార్కాపురం జిల్లా డిమాండ్‌ను నెరవేర్చడం, మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించడం ద్వారా పరిపాలనను నిజంగానే ప్రజల ముంగిటకే తెచ్చారు.

### హామీ నిలబెట్టుకున్న యువనేత

యువనేత నారా లోకేష్ గారు ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. అద్దంకి, కందు కూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడమే కాకుండా, అద్దంకిని కొత్త రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసి ఆ ప్రాంత ప్రజలకు పట్టాభిషేకం చేశారు. వీటితో పాటు మడకశిర, బనగానపల్లె, పీలేరు, అడ్డరోడ్డు జంక్షన్‌లను కొత్త డివిజన్లుగా ప్రకటించడం ద్వారా పాలనలో వేగం పెంచారు. మొత్తానికి, జగన్ హయాంలో ‹ద్రోహం‹ జరిగిన చోట.. నేడు కూటమి ప్రభుత్వం తన పారదర్శక నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది.


### సమస్య పరిష్కార దిశగా రెవెన్యూ క్లినిక్‌లు

వైసీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థ అంటేనే కబ్జాలు, కక్షలు, కన్నీళ్లు.జగన్‌రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ సామాన్యుడి ఆస్తికి భద్రత లేకుండా చేస్తే, అశాస్త్రీయమైన డ్రోన్ సర్వేలు రైతుల మధ్య సరిహద్దు చిచ్చు పెట్టాయి. పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటోల కోసం కోట్లు తగలేసిన జగన్, రికార్డుల కోసం రైతులను ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పించి నరకం చూపించారు. కానీ, నేడు చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ అరాచకానికి ముగింపు పలికింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడమే కాకుండా, సామాన్యుడి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా 'రెవెన్యూ క్లినిక్‌ల'ను తెచ్చింది. ఃఃరేపు రా.. మాపు రా..ఃః అనే పాత పద్ధతులకు స్వస్తి పలికి, 14 రకాల సమస్యల కోసం 14 ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేసి పారదర్శక పాలన అందిస్తోంది. అధికారులే నేరుగా ప్రజల దగ్గరకు వచ్చి రికార్డులతో సహా సమస్యలు పరిష్కరిస్తుండటంతో, రైతులకు తమ భూములపై మళ్లీ భరోసా పెరిగింది.

### ఇది ప్రజల ప్రభుత్వం!

ఓటర్ల సర్వే ప్రారంభానికి ముందే సరిహద్దుల సవరణ పూర్తి చేయడం ద్వారా పరిపాలనపై ప్రభుత్వానికి ఉన్న క్లారిటీ ఏంటో అర్థమవుతోంది. కొత్తగా 28 జిల్లాలు, 81 రెవెన్యూ డివిజన్లతో ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు కొత్త వెలుగుల దిశగా అడుగులు వేస్తోంది. అస్తవ్యస్తమైన జగన్ పాలన నుంచి విముక్తి లభించి, సమర్థవంతమైన చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ గాడిలో పడింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కూటమి ప్రభుత్వానికి అలవాటని ఈ జిల్లాల పునర్వ్యవస్థీకరణ మరోసారి రుజువు చేసింది. చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రభుత్వం పారదర్శకమైన ‹రెవెన్యూ క్లినిక్‌లు‹ మరియు కొత్త జిల్లాల ఏర్పాటుతో సామాన్యుడి భూమికి రక్షణ కవచంలా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ ‹భూమికి భద్రత - రైతుకు భరోసా‹ లభిస్తోంది.

**- దూండి రాకేష్, చైర్మన్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్**



*సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన ముస్లిం మైనార్టీలకు చేదోడుగా ఉంటూ... వారికి కష్టం వస్తే అన్నలా, బాధ కలిగితే తండ్రిలా ఓదార్చి వారి సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాటలు వేశారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో ముస్లిం మైనార్టీల కోసం ఇచ్చిన ప్రతి హామీని 18 నెలల పాలనలోనే అమలు చేసి చూపించారు. నిజమైన సంక్షేమం ముస్లిం సమాజానికి అందించి ముస్లింల మోముపై చిరునవ్వులు వికసింపచేశారు.*

# ముస్లింల మోముపై చిర్నవ్వు.. చంద్రన్న!



సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన ముస్లిం మైనార్టీలకు చేదోడుగా ఉంటూ... వారికి కష్టం వస్తే అన్నలా, బాధ కలిగితే తండ్రిలా ఓదార్చి వారి సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాటలు వేశారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో ముస్లిం మైనార్టీల కోసం ఇచ్చిన ప్రతి హామీని 18 నెలల పాలనలోనే అమలు చేసి చూపించారు. నిజమైన సంక్షేమం ముస్లిం సమాజానికి అందించి ముస్లింల మోముపై చిరునవ్వులు వికసింపచేశారు.

తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచే ముస్లింల సంక్షేమం కోసం పనిచేసింది. 44 ఏళ్ల ప్రస్థానంలో ఇంకా వారి అభివృద్ధి వికాసానికే కృషి చేస్తోంది. 1985లో ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద ముస్లింలకు రాయితీతో రుణాలు అందించి వారికి ఆర్థిక చేదోడుగా నిలిచింది. రాజకీయంగా ముస్లిం నాయకులకు చట్ట సభలకు పంపించి వారి ధ్వని వినిపించేలా పాటుపడింది. ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఎంపీలుగా ముస్లిం నాయకులకు అగ్రస్థానం కల్పించింది. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాంని నియమించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించాడు. హైదరాబాద్ లో హజ్ హౌస్ నిర్మించాడు. హజ్ యాత్రికుల కోసం ప్రత్యేకంగా రాయితీలు కల్పించారు. ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేశారు. దుకాన్ మకాన్ వంటి కార్యక్రమాలు అమలు చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్ లో కడపలో హజ్ భవన్, కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారు. విజయవాడలో హజ్ హౌస్ కు శ్రీకారం చుట్టారు. దాదాపు 10 లక్షల ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. అబ్దుల్ కలాం విదేశీ విద్య ద్వారా ముస్లిం యువకులు విదేశాల్లో చదువుకునేలా ప్రోత్సహించి ఆర్థిక సాయం అందజేశారు.

## జగన్ పాలనలో ముస్లింలకు ధోకా:


టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన 11 మైనార్టీల సంక్షేమ పథకాలను జగన్ రాగానే రద్దు చేశారు. రంజాన్ తోఫా తీసేశాడు. అబ్దుల్ కాలం విదేశీ విద్య పథకానికి తన పేరు పెట్టుకున్నాడు, ముస్లింలను చిన్నచూపు చూపి వారి ఆర్థిక అభివృద్ధిని అడ్డుకున్నాడు. సంక్షేమ పథకాల్లో కోత విధించాడు. 10 మంది ముస్లింలు హత్య చేయబడ్డా వారి కుటుంబాను పరామర్శించలేదు, వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయలేదు. హజ్ యాత్రకు వెళ్లే వారికి ఆర్థిక సాయం ఇవ్వలేదు. మసీదుల మరమ్మతులకు నిధులు ఇవ్వలేదు. ఇమామ్ మోజమ్‌లకు రూ.5 వేల గౌరవ వేతనం అంటూ చివరి ఏడాది అరకొరగా అమలు చేశాడు. ఇలా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు తీరని అన్యాయం చేసింది.

## మైనార్టీలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు:

18 నెలల కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి కోసం వివిధ పథకాలను అమలు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముస్లిం సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంది. బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమం కోసం రూ.5,,434 కోట్లు కేటాయించబడ్డాయి. ఇందులో ఇమామ్‌లు, మోజమ్ ల కోసం ఈ ఏడాదిలోనే రూ.135 కోట్లు విడుదల చేసి చంద్రబాబు గారు పెద్ద మనసు చాటుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెట్టిన 7 నెలల బకాయిలు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసింది. హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేస్తోంది. ఇప్పటికే రూ.14 కోట్లు ఈ పథకానికి కేటాయించారు. 72 మందికి 72 లక్షల చొప్పున తొలివిడతగా ప్రభుత్వం అందజేసింది. ప్రభుత్వం వక్ఫ్ ఆస్తుల రక్షణకు కట్టుబడి ఉందని రంజాన్ ఇఫ్తార్ విందులో చంద్రబాబు గారు ప్రకటించారు. చెప్పిన విధంగానే రాష్ట్రంలో వక్ఫ్ భూములు అన్యాక్రాంతం కాకుండా డిజిటలైజేషన్ చేశారు. పలమనేరులో ముస్లిం బాలిక మిస్బాను వైసీపీ కార్యకర్త వేధింపులతో ఆత్మహత్య చేసుకుంది. కూటమి ప్రభుత్వం రాగానే రూ.5 లక్షల ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందజేయడంతో పాటు అండగా ఉంటామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. మసీదులు, స్మశానాలకు భారీగా నిధులు కేటాయించింది. రంజాన్ సందర్భంగా రూ.10 కోట్లు విడుదల చేశారు. షాదీ ఖానాల కమ్యూనిటీ నిర్మాణానికి రూ.2.90 కోట్లు, నేషనల్ మైనార్టీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కింద రూ.300 కోట్లు రుణాలు ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో హజ్ భవన్, కడపలో హజ్ హౌస్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నారు. నెల్లూరులో బారా షాహీద్ రొట్టెల పండుగ నిర్వహణకు రూ.10 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతుల కోసం ఖర్చు చేశారు. నూర్ బాషా/ దూదేకుల కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.. రూ. 100 కోట్లతో నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. 27 వేల మంది మైనార్టీ ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున రూ.41.37 కోట్లు ఖాతాల్లో జమ చేశాం. ఉర్దూభాషాభివృద్ధికి కృషి చేసిన వారికి 139 మందికి అబుల్ కలాం అజాద్ అవార్డులు ఇచ్చాం. ఈ అవార్డును వైసీపీ ప్రభుత్వం రూ.1.50 లక్షలు అవార్డుకు అందించగా, కూటమి ప్రభుత్వం దాన్ని రూ.2.50 లక్షలకు పెంచింది. తల్లికి వందనం ద్వారా 4.81 లక్షల మంది మైనార్టీ విద్యార్థులకు రూ.718.95 కోట్లు జమ చేశాం. ఇలా అన్ని రంగాల్లో ముస్లింలను వృద్ధిలోకి తీసుకొచ్చే విధంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంది.



- ఎండి నజీర్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




సొంతిల్లు పేద కుటుంబానికి ఆశ కాదు, జీవన భద్రత. ఆ భద్రతను లక్షలాది కుటుంబాలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంది. పట్టణాలనుంచి గ్రామాల వరకు, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందాలన్న సంకల్పంతో ప్రభుత్వ వేగంగా అడుగులేస్తోంది. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడం, కొత్త ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడం, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయడం ద్వారా గృహ నిర్మాణ రంగంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గడిచిన కాలంలో గృహ నిర్మాణం మాటలకే పరిమితం కాకుండా, నిజమైన గృహ ప్రవేశాలుగా మారుతుండటం ఈ ప్రభుత్వ పాలనకు బలమైన నిదర్శనం.



# పేదలే.. పెద్దలయ్యారు!

## సొంతింటితో పేదల గౌరవం నిలిపిన కూటమి

సొంతిల్లు పేద కుటుంబానికి ఆశ కాదు, జీవన భద్రత. ఆ భద్రతను లక్షలాది కుటుంబాలకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గృహ నిర్మాణాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంది. పట్టణాలనుంచి గ్రామాల వరకు, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు అందాలన్న సంకల్పంతో ప్రభుత్వ వేగంగా అడుగులేస్తోంది. పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేయడం, కొత్త ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడం, పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేయడం ద్వారా గృహ నిర్మాణ రంగంలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. గడిచిన కాలంలో గృహ నిర్మాణం మాటలకే పరిమితం కాకుండా, నిజమైన గృహ ప్రవేశాలుగా మారుతుండటం ఈ ప్రభుత్వ పాలనకు బలమైన నిదర్శనం.



### ఉగాది నాటికి గృహ ప్రవేశాలకు ముస్తాబవుతున్న 5 లక్షల ఇళ్లు

గత ప్రభుత్వం మాదిరి ఇళ్లను రద్దు చేయకుండా పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించడంతో మంత్రి పార్థశారథి నాయకత్వంలోని గృహ నిర్మాణ శాఖ 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదల చేతికి తాళాలిచ్చింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా ఉగాది నాటికి మరో 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలనే లక్ష్యంతో గృహ నిర్మాణ శాఖ పనిచేస్తుంది.

### ఎన్‌టీఆర్ హౌసింగ్-పీఎంఏవై (గ్రామీణ్): పేదల ఇంటి కలకు భరోసా

పీఎంఏవై (జీ) – ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపట్టింది. ఇప్పటికే గ్రామీణ పేదలనుంచి దరఖాస్తులు స్వీకరించబడగా, ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా ఇంట్లో కూర్చొని దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి వివక్ష లేకుండా, రాజకీయ జోక్యం లేకుండా, పూర్తిగా పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోంది. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పం. అందుకే దరఖాస్తు నుంచి కేటాయింపు వరకు మొత్తం ప్రక్రియను టెక్నాలజీ ఆధారంగా ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా అమలు చేస్తోంది. 3 లక్షల మంది వరకు గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ప్రజలు ఈ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. వీరితో పాటు స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలనే పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుంది.


### ప్రతి పేదవాడికి సొంతిల్లుండడమే విజన్-2047 లక్ష్యం

ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే స్వర్ణాంధ్ర విజన్–2047 ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబం సొంత ఇల్లు కలిగి ఉండడంవల్ల ఆర్థిక, సామాజిక భద్రత పెరుగుతుంది. ఇది పేదల ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. భవిష్యత్తులో ప్రతి కుటుంబం స్వావలంబనతో, సంతోషంగా జీవించగల అవకాశాన్ని అందిస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వం అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 2.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు సహాయం అందిస్తుంది. రహదారులు, నీరు, విద్యుత్‌వంటి మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది.

పేదలకు ఇల్లు ఇవ్వడమంటే కేవలం నాలుగు గోడలు కట్టడం కాదు. అది భద్రత, గౌరవం, స్థిర జీవితం కల్పించడం. గతంలో జగన్‌రెడ్డి పెండింగ్ పెట్టిన ఇళ్లను తిరిగి పూర్తి చేయడం ద్వారా రాజకీయ కక్షలకంటే పేదల కడుపు, వారి కలలే కూటమి ప్రభుత్వానికి ముఖ్యమన్న నమ్మకాన్ని సముపార్జించింది!

- నూకసాని బాలాజీ యాదవ్, చైర్మన్, ఏపీటీడీసీ





*"పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం" అనే సూత్రాన్ని అమలు చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మౌలిక వసతులపై దృష్టి సారించింది. నూతన సంవత్సరం సందర్భంగా వృద్ధి యత్నాలు, సవాళ్లు, భవిష్యత్ లక్ష్యాలపై అవలోకనం...*



# ప్రగతి పథంలో పంచాయతీలు !

"పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం" అనే సూత్రాన్ని అమలు చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మౌలిక వసతులపై దృష్టి సారించింది. నూతన సంవత్సరం సందర్భంగా వృద్ధి యత్నాలు, సవాళ్లు, భవిష్యత్ లక్ష్యాలపై అవలోకనం...

### కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు కొత్త ఊపు

గాడితప్పిన పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆగస్టు 23, 2025న 13,326 గ్రామాల్లో ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించి, వరల్డ్ రికార్డు సృష్టించారు. "పల్లెకు పండుగ" కార్యక్రమంతో అభివృద్ధి పనులను పండుగలా చేశారు. పంచాయతీలకు రూ.4వేల కోట్లు విడుదల చేసి, గ్రామాలకు ఊపిరి పోశారు. "పల్లె పండుగ" ద్వారా 4,500 కి.మీ. సిమెంట్ రోడ్లు, 1,300 కి.మీ. బీటీ రోడ్లు, 25 వేల మిని గోకులాలు ఏర్పాటు చేశారు. 18 నెలల్లోనే ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రజలకు 24కోట్లు పని దినాలు కల్పించడం జరిగింది. అడవి తల్లి బాట కార్యక్రమం ద్వారా రూ.1,005 కోట్లతో 1,069 కి.మీ మేర రోడ్లను వేసి డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ గా కృషి చేయడం జరిగింది. 2026 నాటికి 94 లక్షల కుటుంబాలకు తాగునీటి కుళాయి కనెక్షన్లు అందించే లక్ష్యం కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది.

### గత పాలనలో పంచాయతీలు నిర్వీర్యం

2019-24 మధ్య గత వైసీపీ పాలనలో గ్రామాలు సమస్యల ఊబిలో కొట్టుమిట్టాడాయి. పంచాయతీ నిధులు రూ.13వేల కోట్లు దారి మళ్లించి, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. సర్పంచ్‌లను "ఉత్సవ విగ్రహాలు"గా మార్చి, గ్రామాల్లో బ్లీచింగ్ పొడి కొనుగోలుకు కూడా నిధులు లేకుండా చేశారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించి, పంచాయతీ ఖాతాలు ఖాళీ చేశారు. చెత్త సంపద కేంద్రాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మార్చారు. వీధి దీపాల నిర్వహణ లేక గ్రామాలు అంధకారం ఉన్నాయి. ఉపాధి హామీ పథకంలో 5 లక్షల జాబ్ కార్డులు తొలగించి, పేదల జీవనోపాధిని దెబ్బతీశారు. దొంగ మస్తరులతో రూ.1,300 కోట్లు దోచుకున్నారు. జల్‌జీవన్ మిషన్‌లో మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకుండా పథకాన్ని నిర్వీర్యం చేశారు. 94 లక్షల కుటుంబాలకు గాను కేవలం 39 లక్షలకు మాత్రమే కుళాయి కనెక్షన్లు అందించి, రూ.4,235 కోట్లు దోపిడీ చేశారు. ఈ పథకం అమలులో రాష్ట్రం 30వ స్థానానికి దిగజారింది. గ్రామస్తులు సమస్యలకు సమాధానాలు చెప్పలేక, సర్పంచ్‌లు తెల్ల ముఖాలు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి గ్రామీణ కుటుంబాన్ని పేదరికం నుండి బయటపడేటట్లు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది. గ్రామీణ ప్రాంతాలను సుసంపన్నంగా, స్వావలంబనగా మార్చే లక్ష్యాన్ని 2026లో సాకారం చేయాలి. నూతన సంవత్సర శుభాకాంక్షలతో, ప్రగతి పథంలో పంచాయతీలు ముందుకు సాగాలని, గ్రామాల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నాము. ఈ ప్రయాణంలో ప్రభుత్వం, పంచాయతీలు, గ్రామస్తులు కలిసి కొత్త చరిత్ర రాయాలి!

**- ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే**

---

# భద్రత.. భరోసా.. సంక్షేమ హాస్టళ్లు!

గత వైసీపీ పాలనలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ పరిస్థితి దయనీయ స్థాయికి దిగింది. పేదవర్గాల పిల్లలు చదువుకునే ఈ హాస్టల్స్‌లో కనీస వసతులు కూడా లేవు. విద్యార్థులు తాగునీరు, భోజనం, శుభ్రత, విశ్రాంతి సదుపాయాల లేమితో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కరెంట్, ఫ్యాన్లు, లైట్లు అన్నీ అరకొరగా ఉండేవి. ఆడపిల్లలకు బాత్‌రూమ్‌ల లేమితో స్నానం కూడా కష్టమైపోయింది. వసత గృహాల నిర్వహణకు కేవలం రూ.20 కోట్లకంటే తక్కువ నిధులు మాత్రమే ఖర్చు చేయడం, సమీక్షలలో అణచివేత, శ్రద్ధాహీనత వల్ల విద్యార్థుల భవిష్యత్తు పక్కన పడిపోయింది. కర్నూల్ జిల్లాలో విద్యార్థులు రోడ్లపైకి రావడం, నిరసనలు చేయడం ఈ పరిస్థితిని బాగానే ప్రతిబింబిస్తుంది.

### కూటమి ప్రభుత్వం సంచలన మార్పులు :

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సంక్షేమానికి విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో హాస్టల్స్ అభివృద్ధి, మరమ్మత్తులకు విస్తృతమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. విద్యార్థులు చదువుకు సంబంధించిన సౌకర్యాలతో పాటు, భోజన, టాయిలెట్స్, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 65 కొత్త వసతి గృహాలు నిర్మించడానికి రూ.221 కోట్లు కేటాయించబడ్డాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా హాస్టల్ మరమ్మత్తులకు బడ్జెట్‌లో రూ.143 కోట్లు కేటాయించారు.

### విద్యార్థులకు సమగ్ర సంక్షేమం:

కూటమి ప్రభుత్వం మాత్రమే దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా వికలాంగులకు 6వేల రూపాయలు, మంచానికి పరిమితమైనవారికి రూ.15,000 పింఛను అందిస్తోంది. ఆడపిల్లల కోసం దీపం పథకం-2 ద్వారా 3 ఉచిత గ్యాస్ కనెక్షన్లు 93 లక్షల కుటుంబాలకు అందించడం, పేదవాడి కడుపు నింపే రూ.5 అన్న క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా 204 కేంద్రాల్లో పునరుద్ధరించడం వంటి సంక్షేమ చర్యలు చేపట్టబడ్డాయి.

ప్రభుత్వం నిర్వహించిన 'స్మార్ట్ కిచెన్, స్మార్ట్ హెల్త్, స్మార్ట్ చిల్డ్రన్' విధానం ద్వారా విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారం అందిస్తోంది. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' పథకం ద్వారా స్థానికత ఆధారంగా నాలుగు జోన్లలో ఆహారం అందించడం, ఆహార నాణ్యతను పెంపొందించడం జరిగింది.

### హాస్టల్స్ అభివృద్ధి, మరమ్మత్తులు:

65 కొత్త వసతి గృహాల నిర్మాణానికి రూ.221 కోట్లు, 840 హాస్టల్స్ నిర్వహణకు రూ.143 కోట్లు కేటాయించడం, బీసీ, ఎస్సీ హాస్టల్స్ మరమ్మత్తులు, ఆర్వో ప్లాంట్లు, బెడ్స్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, అంబేద్కర్ గురుకులల్లో మరమ్మత్తులు, టాయిలెట్స్ నిర్మాణం వంటి చర్యలు జరుగుతున్నాయి. బీసీ హాస్టల్స్‌కు గతంలో పెండింగ్ ఖర్చులు రూ.110 కోట్లు, కాస్మెటిక్ చార్జులు రూ.20.5 కోట్లు విడుదల చేయబడ్డాయి. అదనంగా, హాస్టల్స్ మరమ్మత్తులకు రూ.10 కోట్లు, బెడ్‌లు, మౌలిక సదుపాయాలకు రూ.25 కోట్లు కేటాయించబడ్డాయి.

### ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు జవాబుదారీ:

సీఎం చంద్రబాబు ప్రతి నెలా గ్రామాల్లో పర్యటిస్తూ, పేదలకు, విద్యార్థులకు ప్రత్యక్ష సాయం అందిస్తున్నారు. వైసీపీ విధానం లాంటి పరదాల మాటున దాక్కోవడం, చెట్లు కొట్టించడం, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకపోవడం కంటే కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు, సామాజిక సంక్షేమానికి నిజమైన దృష్టి చూపుతోంది. ప్రభుత్వ హాస్టల్స్ కేవలం నివాస కేంద్రాలు కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది కావాలని కూటమి ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోంది.


### వైసీపీ పాలనలో వైఫల్యం :

2019-2024 మధ్య వైసీపీ పాలనలో హాస్టల్స్ 'నాడు-నేడు' పేరుతో అభివృద్ధి లేకుండా వృధా ఖర్చు చేయబడ్డాయి. రంగులు, తియ్యటం వంటి పక్కా పనులకు శ్రద్ధ ఉండగా, విద్యార్థులకు తాగునీరు, భోజనం, శుభ్రత, భద్రత కల్పించడంలో విఫలమయ్యారు. ప్రధాన మంత్రి జగన్ రెడ్డి ఏ ఒక్క రోజు హాస్టల్స్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించలేదు. 250 మంది విద్యార్థులకు కేవలం 9 గదులు, ఫ్యాన్లు, లైట్లు అరకొరగా ఉండేవి. వసత గృహాలను సమస్యల నిలయాలుగా మార్చడం, విద్యార్థులను భయపడే పరిస్థితిలో ఉంచడం వైసీపీ పాలనలో సాధారణం.

### భవిష్యత్తుకి సంకల్పం:

కూటమి ప్రభుత్వం సాధించిన సంక్షేమ మార్పులు, హాస్టల్స్ అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం, టాయిలెట్స్, ఆధునిక సౌకర్యాల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును భద్రం చేయడంలో కృషి కొనసాగుతోంది. హాస్టల్స్ అభివృద్ధి కేవలం విద్యార్థుల సౌకర్యానికి కాకుండా, రాష్ట్రానికి భవిష్యత్తులో స్థిరమైన మౌలిక వసతల పునాదిగా మారతాయి.

**- ప్రవీణ్, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**



ముప్పై ఏళ్ల క్రితం విద్యుత్ సంస్కరణలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టినప్పుడు ప్రపంచ బ్యాంకు జీతగాడని అందరూ అన్నారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆ మాటలను సైతం భరించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగి ప్రజల కోసం 75 ఏళ్ల వయస్సు యువకుడిలా నిరంతరం పని చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీవ్ర విద్యుత్ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని విద్యుత్ సంస్కరణలు చేపట్టి 2004 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు.



# గ్రీన్ ఎనర్జీతో.. కొత్త వెలుగులు

ముప్పై ఏళ్ల క్రితం విద్యుత్ సంస్కరణలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టినప్పుడు ప్రపంచ బ్యాంకు జీతగాడని అందరూ అన్నారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అ మాటలను సైతం భరించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగి ప్రజల కోసం 75 ఏళ్ల వయస్సు యువకుడిలా నిరంతరం పని చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీవ్ర విద్యుత్ లోటుతో ఉన్న రాష్ట్రాన్ని విద్యుత్ సంస్కరణలు చేపట్టి 2004 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేశారంటే అది చంద్రబాబు నాయుడు విజన్‌తోనే సాధ్యమైందని చెప్పేందుకు ఏ మాత్రం ఆలోచన చేయాల్సిన అవసరం లేదు. రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కరెంటు కోతల్లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారు. 2018 నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తయారు చేశారు. తాజాగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు తన ముందు చూపుతో రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ వైపు పరుగులు పెట్టిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కీలకమైన విద్యుత్ రంగాన్ని సంస్కరణలు చేపట్టింది. వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి నాణ్యమైన విద్యుత్ రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తుంది. ఇంధన రంగంలో రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతుంది. ఈ రంగంలో ఇప్పటికే రూ.ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, 3.70 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్ ఛార్జీల పెంపు లేదని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా, వ్యయ అంచనా రూ.57,544 కోట్లు, 3 డిస్కంల రాబడి రూ.44,323 కోట్లు, ఈ రెండింటి మధ్యనున్న లోటు రూ.12,632 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా భరించేందుకు ఆమోదం తెలిపింది. అదేవిధంగా వచ్చే నాలుగేళ్లలో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా ప్రకటించారు.

## కొనుగోలు వ్యయం తగ్గించేందుకు ప్రణాళికలు:

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. యూనిట్ కొనుగోలు ధరను రూ.5.16ల నుంచి రూ.4.80లకు తగ్గించనుంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటివరకు రాష్ట్రం వెనుకబడి ఉంది. దీనిని అధిగమించేందుకు రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతుంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో 1,60,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులే లక్ష్యంగా కృషి చేస్తుంది. సౌర, పవన, హైబ్రిడ్, మినీ హైడ్రో, పంప్డ్ స్టోరేజి విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి, గ్రీన్ హైడ్రోజన్, బయో ఇథనాల్, ఈవీ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించింది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో రూ.10వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఐదేళ్లపాటు శుద్ధ ఇంధన పాలసీ అమల్లో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. దీని కోసం రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన తయారీ పార్కులను ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న లక్ష్యాన్ని నెరవేర్చేందుకు.. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించి స్థానిక, జాతీయ, అంతర్జాతీయ లక్ష్యాలను సాధించడమే ఇంటిగ్రే టెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (సమీకృత శుద్ధ ఇందన విధానం) ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దీనికోసం 4టీ.. అంటే ట్రెండ్స్.. టెక్నాలజీ.. ట్రాన్స్ఫర్మేషన్.. ట్రేడ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

## ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ ప్యానెళ్లు.. బీసీలకు రూ.80వేలు సబ్సిడీ :

రాష్ట్రంలో సోలార్ విద్యుత్ వినియోగించుకునేందుకు ఎస్టీ, ఎస్సీలకు ఉచిత సోలార్ ప్యానెళ్లు, ఇతరులకు రూ.60 వేలు సబ్సిడీ లభిస్తుంది. బీసీలకు దీనికి అదనంగా మరో రూ.20 వేలు కలిపి రూ.80 వేల సబ్సిడీని కూటమి ప్రభుత్వం అందిస్తుంది. సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటిపై 2కిలో వాట్ల సామర్థ్యంతో సౌరపలకలను ఏర్పాటు చేయించి సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దానున్నారు. ప్రస్తుతం సరాసరి ప్రతి ఇంటికి 100 యూనిట్ల విద్యుత్ అవసరం ఉందని, సూర్యఘర్ ద్వారా మిగిలే విద్యుత్‌ను డిస్కంల ద్వారా కొనుగోలు చేసి ప్రతి ఇంటికి డబ్బులు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

## కుప్పంలో 'సౌర'భాలు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి సంబంధించి అనేక పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు క్యూ కడుతున్నాయి. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం 'సౌర'భాలు వెదజల్లనుంది. పీఎం సూర్యఘర్ పథకం అక్కడ ప్రత్యేకత సంతరించుకోనుంది. ఇక్కడి గృహవిద్యుత్తు కనెక్షన్లను సౌర వ్యవస్థతో అనుసంధానించడానికి చేపట్టనున్న పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో 50 వేల గృహ కనెక్షన్లకు సౌరవిద్యుత్తు ఏర్పాటు లక్ష్యంగా అధికారులు చర్యలు ప్రారంభించారు. కుప్పం రూరల్ ఎలక్ట్రిక్ కోఅపరేటివ్ సొసైటీ (రెస్కో) పరిధిలో 1.30 లక్షల వరకు విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో గృహ వినియోగ కనెక్షన్లు సౌర విద్యుత్తు అందించేందుకు ఎస్పీడీసీఎల్, రెస్కో అధికారులు గుర్తించారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ సర్వీసులను సైతం సౌర విద్యుత్తు విభాగంలోకి మార్చే చర్యలు చేపట్టనున్నారు. సౌర విద్యుత్తును ఇళ్లకు వినియోగించాక మిగులు విద్యుత్తును మళ్లీ ప్రభుత్వానికి విక్రయించేలా నెట్ మీటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.


## ప్రభుత్వ కార్యాలయాలకు 'సౌర' వెలుగులు :

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గాడిన పెట్టేందుకు కృషి చేస్తుంది. అంతే కాకుండా గ్రీన్ ఎనర్జీ స్థాపనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తు ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా నిలిపేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నిరంతరం కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగానే విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం ఎన్‌టీపీసీ విద్యుత్ వ్యాపార్ నిగమ్ లిమిటెడ్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు ప్రభుత్వ కార్యాలయాలపై (రూఫ్‌టాప్) 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. ఈ ప్రాజెక్టుల నుంచి విద్యుత్ తీసుకోవడం వల్ల ఒప్పంద వ్యవధిలో సుమారు రూ.2,957 కోట్లు ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మేరకు సంస్థ సర్వే చేసి 496 కార్యాలయాల పరిధిలో సౌర ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని గుర్తించింది. వీటి పరిధిలో సుమారు 147 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను మొదటి దశలో ఏర్పాటు చేయాలని సంస్థ భావిస్తోంది.

## విద్యుత్ రంగంలో పరిష్కారాలు, క్లీన్ ఎనర్జీ పెట్టుబడులు- విద్యుత్ విప్లవం :

విద్యుత్ రంగం గడిచిన కొన్ని సంవత్సరాలలో ఎదుర్కొన్న ఆర్థిక, సాంకేతిక సవాళ్లను దృష్టిలోకి తీసుకుంటే, ఈ రంగంలో తాజాగా తీసుకున్న చర్యలు నిరంతర విద్యుత్ సరఫరా, వినియోగదారుల పునరుద్ధరణకు దోహదపడుతున్నాయి. ముఖ్యంగా యూనిట్ విద్యుత్ ధరను రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గించే నిర్ణయం వినియోగదారులకు, పరిశ్రమలకు సమానంగా లాభాన్ని అందిస్తోంది. ఇది గృహ వినియోగదారుల నెలవారీ బిల్లులను తగ్గించడమే కాకుండా, చిన్న, మధ్యతరహా వ్యాపారాల వ్యయ భారం కూడా తగ్గిస్తుంది. ఈ నిర్ణయం వల్ల మార్కెట్‌లో పోటీ పెరుగుతుంది, పెట్టుబడిదారులకు కొత్త అవకాశాలు ఏర్పడతాయి. విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ట్రూ డౌన్ విధానం దేశంలో విద్యుత్ రంగంలోని గడ్డివిద్రోహాన్ని తగ్గించగలదు. అదేవిధంగా, ప్రభుత్వం సబ్‌సిడీ భారం తగ్గించడంలో కూడా సహాయం పొందుతుంది. వినియోగదారులు తక్కువ ధర విద్యుత్ కారణంగా ఎక్కువ వినియోగానికి ప్రేరణ పొందుతారు, జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. విద్యుత్ రంగంలో ఈ బలమైన ఆధారాన్ని పునరుద్ధరించడం క్రమంలో, భారత ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ప్రకటించింది. ఇది దేశంలో సౌర, పవన, హైడ్రో పవర్ ప్రాజెక్టుల విస్తరణకు గ్రీన్ సిగ్నల్. దీని ద్వారా కార్బన్ ఉద్గారాలు తగ్గుతూ, వాతావరణ మార్పుల సమస్య పరిష్కారంలో భారత దేశం ముందంజలో నిలుస్తుంది. ఈ పెట్టుబడులు ఉద్యోగ అవకాశాలను పెంచుతాయి, పరిశ్రమలో నూతన సాంకేతికత ప్రవేశానికి దోహదం చేస్తాయి. దీర్ఘకాలికంగా విద్యుత్ ధరల స్థిరత్వానికి, గ్రీన్ టెక్నాలజీ విస్తరణకు, ఆర్థిక వృద్ధికి ఇది ప్రేరణగా మారుతుంది. కొత్త ప్లాంట్లు పూర్వపు కాలుష్యాన్ని తగ్గిస్తాయి, పరిశ్రమల పోటీని పెంచుతాయి. సంక్షిప్తంగా చెప్పాలంటే, విద్యుత్ కొనుగోలు ధర తగ్గింపు, క్లీన్ ఎనర్జీ పెట్టుబడులు కలిపి భారత విద్యుత్ రంగంలో ఒక విప్లవాత్మక మార్గాన్ని ప్రారంభిస్తున్నాయి. వినియోగదారులు, పరిశ్రమలు, ప్రభుత్వం అందరూ దీని ద్వారా లాభాన్ని పొందుతూ, భవిష్యత్తులో శక్తివంతమైన, పర్యావరణ అనుకూల విద్యుత్ వ్యవస్థలో భాగమవుతారు.

- సాయికళ్యాణ్, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్





కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేవన్న చేదు నిజాన్ని గుర్తించింది. ప్రచారం కోసం కాదు, సమస్య పరిష్కారం కోసం నిధులు విడుదల చేసింది. తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.**86.68** లక్షలు కేటాయించి, ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన వసతులు కల్పించే దిశగా అడుగులు వేసింది. చిన్నారుల ఆరోగ్యం, భద్రతే లక్ష్యంగా పని ప్రారంభించింది.

# అంగన్వాడీలకే.. అమ్మలా!

## జీతం.. జీవితమిచ్చి కొండంత అండగా నిలచిన కూటమి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస సదుపాయాలు కూడా లేవన్న చేదు నిజాన్ని గుర్తించింది. ప్రచారం కోసం కాదు, సమస్య పరిష్కారం కోసం నిధులు విడుదల చేసింది. తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.86.68 లక్షలు కేటాయించి, ఒక్కో అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన వసతులు కల్పించే దిశగా అడుగులు వేసింది. చిన్నారుల ఆరోగ్యం, భద్రతే లక్ష్యంగా పని ప్రారంభించింది.

అంగన్వాడీలకు జీతాల విషయంలోనూ కూటమి ప్రభుత్వం స్పష్టమైన మార్పు తీసుకొచ్చింది. ఎన్నడూ లేనివిధంగా ప్రతి నెల 1న వేతనాలు అందేలా వ్యవస్థను పునరుద్ధరించింది. గతంలో నెలల తరబడి జీతాల కోసం ఎదురుచూసిన పరిస్థితికి పూర్తిగా చెక్ పెట్టింది. అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవం, భరోసా కల్పించిన పాలికగా కూటమి ప్రభుత్వం నిలిచింది. డిజిటల్ పాలన పేరుతో కాకుండా, వాస్తవంగా పనిచేసే టెక్నాలజీని కూటమి ప్రభుత్వం అందించింది. రూ.75 కోట్ల వ్యయంతో 58,204 మంది అంగన్వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జి స్మార్ట్‌ఫోన్లు ఇచ్చింది. ఫీల్డ్‌లో ఉపయోగపడే ఫోన్లను అందించడంవల్ల హాజరు 70 శాతంనుంచి 96 శాతానికి పెరగడం గమనార్హం. ఇది కాగితాలపై కాదు, కళ్లముందు కనిపిస్తున్న మార్పు.

### గ్రాట్యుటీ నుంచి మినీ అంగన్వాడీల వరకు.. చారిత్రాత్మక నిర్ణయాలు

ఏళ్ల తరబడి అంగన్వాడీలు ఎదురుచూసిన గ్రాట్యుటీ అంశంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల హామీని అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే అమలు దిశగా తీసుకెళ్లింది. ఏటా రూ.20 కోట్ల వ్యయంతో లక్షమంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు గ్రాట్యుటీ అందించేందుకు సిద్ధమైంది. కేంద్రం సహకరించకపోయినా, రాష్ట్రం భారం మోయడానికి ముందుకు రావడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. 2025-26 బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయించడం మాటల ప్రభుత్వం కాదు, పనిచేసే ప్రభుత్వమనే సంకేతం.

మినీ అంగన్వాడీల విషయంలోనూ విప్లవాత్మక మార్పులు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 5,000 మినీ అంగన్వాడీలను పూర్తిస్థాయి అంగన్వాడీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభమైంది. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా పదోన్నతి, పూర్తిస్థాయి వేతనాలు, కొత్తగా 5,000 మంది సహాయకుల నియామకం గ్రామీణ సేవలకు బలమిచ్చే నిర్ణయాలు.. ఇది అంగన్వాడీల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పాలన.

### జగన్ పాలనలో నిర్లక్ష్యం- వాగ్దానాలు, వైఫల్యాలు

వైసీపీ పాలనలో అంగన్వాడీల అగచాట్లు అన్నీ ఇన్నీ కావు. నాడు-నేడు పేరిట వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పిన జగన్, అంగన్వాడీ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యాడు. తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. అంగన్వాడీ సిబ్బంది ప్రయివేట్‌గా నీళ్లు కొనుక్కోవాల్సిన దుస్థితి దృశ్యాలూ తక్కువేం కాదు. వాస్తవానికి -అవే జగన్ పాలనా అసమర్థతకు అద్దం పట్టేవి! ఐదేళ్ల వైసీపీ పాలనా హయాంలో.. 17,984 కొత్త అంగన్వాడీ కేంద్రాలు నిర్మిస్తానన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. జీతాల విషయంలోనూ జగన్ అంగన్వాడీలను మోసం చేశాడు. తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానని ఆశచూపించి.. గద్దెనెక్కిన తరువాత తూచ్ అన్నాడు.కేవలం రూ.1,000 పెంపుతో సరిపెట్టాడు. ఆదాయ పరిమితి నిబంధనలతో వేలమంది అంగన్వాడీలు పింఛన్లు, అమ్మఒడి, ఇళ్ల పట్టాలవంటి సంక్షేమ పథకాలు కోల్పోయారు. అంగన్వాడీల హక్కుల కోసం సాగించిన సమ్మెపై జగన్ మోపిన ఉక్కుపాదం.. అంగన్‌వాడీల హక్కులు, సంక్షేమంపట్ల జగన్‌కి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం చేస్తుంది. సమ్మెపై ఎస్మా ప్రయోగాలు, అరెస్టులతో.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాడు జగన్.డిజిటల్ పాలన పేరిట ఇచ్చిన 4జీ ఫోన్లు పనికిరా కుండా మారి, చివరకు ప్రభుత్వానికే సరెండర్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇవన్నీ జగన్ పాలన వైఫల్యానికి మచ్చుతునకలు!!

మొత్తంగా చూస్తే 2025నాటికి అంగన్వాడీలకు నిజమైన భరోసా ఇచ్చింది కూటమి ప్రభుత్వమే. మాటల రాజకీయాలు కాదు, పనితనంతో నిలిచిన పాలనగా కూటమిప్రభుత్వం అంగన్వాడీలనమ్మకాన్ని చూరగొంది.

**- శాంతి జలసూత్రం, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

